

నంది పత్రిక

మా కలం - సామాన్యుడి బలం

GSTIN 37AMRPM5719R1ZX

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162



ఎడిటర్: మహేష్ యాదవ్ | ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ | సంపుటి : 4 | No: KNL/3-77(D)/2026-2030 | సంచిక : 306 | బుధవారం 18 - నవంబర్ - 2026 | పేజీలు : 12 | వెల-3

Published From : KURNOOL circulated at Nandyal Alluri SitharamaRaju,Anakapalli,Anantapur,Annamayya,Bapatla,Chittoor, Konaseema,East Godavari,Eluru,Guntur,Kakinada,Krishna,,NTR, Palnadu,Parvathipuram Manyam,Prakasam,Nellore,Sri Sathya Sai,Srikakulam,Tirupati,Visakhapatnam,Vizianagaram,West Godavari, YSR Kadapa,Hyderabad,Ranga Reddy,Medchal-Malkajgiri,Warangal,Hanamkonda,Nizamabad,Karimnagar, Khammam,

సమ్మక్క సాగర్ బ్యారేజీకి త్వరలోనే ఎన్ఓసీ!



- ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయికి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి,
- ఎన్ఓసీ ప్రక్రియను వేగవంతం చేస్తామని హామీ ఇచ్చిన ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి,
- రాయ్‌పూర్‌లో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల కీలక భేటీ,
- బ్యారేజీ నిర్మాణం పూర్తి.. నీటి నిల్వకు అనుమతులే కీలకం,
- ఛత్తీస్‌గఢ్‌లో కేవలం 33 ఎకరాలే ముంపునకు గురవుతాయని ఐఐటీ ఖరగ్‌పూర్ నివేదిక,
- భూసేకరణ, పరిహారం, పునరావాసానికి నిధులు చెల్లించేందుకు తెలంగాణ సంసిద్ధత,

2లో

ఏపీకి తుపాను ముప్పు..

ప్రజలను అప్రమత్తం చేయాలన్న సీఎం చంద్రబాబు



అక్వాన్ తుపానుపై సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్
ఈ నెల 19, 20 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
మచిలీపట్నానికి 660 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమైన తుపాను
ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలని ఆదేశం
మత్స్యకారులు వేటకు వెళ్లొద్దంటూ ముందస్తు సూచనలు

బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను తీరం దిశగా దూసుకువస్తున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. తుపాను తీవ్రత, కదలికలు, ముందస్తు జాగ్రత్తలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తాజా పరిస్థితులను సమీక్షించిన సీఎం, విపత్తు నిర్వహణ విభాగంతో పాటు తీరప్రాంత జిల్లాల యంత్రాంగాన్ని పూర్తిగా అప్రమత్తం చేశారు.వాతావరణ శాఖ వివరాల ప్రకారం.. ప్రస్తుతం అక్వాన్ తుపాను చెన్నైకి 610 కిలోమీటర్లు, మచిలీపట్నానికి 660 కిలోమీటర్లు, విశాఖపట్నానికి 670 కిలోమీటర్లు, ఒడిశాలోని గోపాల్‌పూర్‌కు 790 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. ఈ తుపాను ప్రభావంతో రాష్ట్రంలో ఈ నెల 19, 20 తేదీల్లో విస్తారంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు సీఎంకు వివరించారు.తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలకు ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారాన్ని, హెచ్చరికలను పంపేందుకు పటిష్ఠమైన సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచాలని చంద్రబాబు ఆదేశించారు. ఇందులో భాగంగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బందిని క్షేత్రస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. సిబ్బంది నేరుగా ప్రజల వద్దకు వెళ్లి తుపాను ముప్పుపై అవగాహన కల్పించాలని, అవసరమైన రక్షణ చర్యలపై వారికి సమాచారం అందించాలని ఆదేశించారు. సముద్రం అల్లకల్లోలంగా మారే సూచనలు ఉండటంతో మత్స్యకారులు ఎవరూ వేటకు వెళ్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు..



రూ.5 లక్షల జీవిత బీమా.. 19న దరఖాస్తుల ప్రారంభం

సిద్ధిపేట సభలో ఇందిరమ్మ బీమా పథకానికి శ్రీకారం

2లో

అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు.. సీఎం ఆదేశాలు

రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు బీమా భద్రత కల్పించే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ బీమా పథకాన్ని అమలు చేయనుంది. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అందుతున్న బీమా ప్రయోజనాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకురావాలని ముఖ్యమంత్రి రేవంత్

రాజీవ్, సోనియాల అనుబంధంపై వ్యాఖ్యలు..



సోనియా గాంధీ పుస్తకావిష్కరణలో తల్లిదండ్రుల అనుబంధాన్ని గుర్తుచేసుకున్న రాహుల్
తల్లిదండ్రుల భోజన సమయాల గురించి మాట్లాడిన వ్యాఖ్యలపై విమర్శలు
విమర్శలకు కౌంటర్‌గా ఎక్స్‌లో శివపార్వతుల శిల్పం ఫొటో పోస్ట్ చేసిన ప్రతిపక్ష నేత
బీజేపీ, ఆర్ఎస్ఎస్ మద్దతుదారులను ఉద్దేశించి రాహుల్ గాంధీ రాజకీయ వ్యాఖ్యలు
విద్వేషం నుంచి విముక్తి కల్పించి ప్రేమను పంచడమే తన విధి అని వెల్లడి

2లో

తల్లిదండ్రులైన మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ, సోనియా గాంధీల మధ్య ఉన్న అనుబంధంపై తాను చేసిన వ్యాఖ్యలపై వచ్చిన విమర్శలకు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ప్రేమను వ్యక్తపరచడం, అనుభవించడం అనే అంశంపై ఆయన ఒక రాజకీయ ప్రకటనను విడుదల చేస్తూ, దానికి సంబంధించి ఒక ఆలయ శిల్పం ఫొటోను జతచేశారు.

సోనియా గాంధీ జీవిత అనుభవాలతో రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' అనే పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సోమవారం రాహుల్ గాంధీ ప్రసంగించారు. ఈ సందర్భంగా తన తల్లిదండ్రుల మధ్య ఉన్న ప్రేమానురాగాలను ఆయన గుర్తుచేసుకున్నారు. భోజనం చేసే ప్రతిసారీ తన తండ్రి రాజీవ్ గాంధీ ఒళ్లో తల్లి సోనియా గాంధీ కూర్చునేవారని రాహుల్ పేర్కొన్నారు. "ప్రతి రోజూ భోజన సమయంలో నాన్న ఉండేవారు, నాన్న ఒళ్లో అమ్మ కూర్చునేది" అని రాహుల్ అనడంతో, వేదికపై ఉన్న సోనియా గాంధీ కాస్త ఇబ్బందిగా నవ్వారు. సాధారణంగా ఇతర కుటుంబాల్లో ఇలాంటి దృశ్యాలు కనిపించవని ఆ తర్వాత తనకు అర్థమైందని, చిన్నతనంలో ఇది సాధారణ విషయమే అనుకుని ఒక స్నేహితుడిని వారి తల్లిదండ్రుల గురించి కూడా అలాగే ప్రశ్నించానని రాహుల్ వివరించారు.

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే.. ఆత్మకథలో ఎందుకు రాయలేదు?

సోనియా ఆత్మకథలో తెలంగాణ ఏర్పాటు ప్రస్తావన లేదన్న కేటీఆర్
తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే సమాధానం చెప్పాలని డిమాండ్
ఇది ప్రజల పోరాట ఫలితం.. సోనియా దయాభిక్ష కాదని స్పష్టీకరణ

2లో



పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ

భారత్ అభివృద్ధి, ఆసియాన్ శ్రేయస్సు ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయన్న మోదీ
'యాక్ట్ ఈస్ట్' విధానంతో ఇరుపక్షాల మధ్య బంధం మరింత బలోపేతం
వికసిత భారత్ 2047, ఆసియాన్ విజన్ 2045 లక్ష్యాలు కీలకం

2లో



విద్యుల భద్రతపై 2 నెలల్లో చట్టాన్ని చేయండి



బహుళ అంతస్తుల భవనాల్లో ఉండే ఎలివేటర్ల (లిఫ్ట్‌ల) భద్రతపై ఎప్పటి నుంచో చర్చలో ఉన్న నూతన చట్టం రూపకల్పనను వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)కి హైకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఎనిమిది వారాల్లో ముసాయిదాను రూపొందించి మంత్రిమండలి ఎదుట ఉంచేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఎలివేటర్ల నిర్వహణ, భద్రతా ప్రమాణాలు సరిగాలేక గత ఏడాది పోలీసు బెటాలియన్ కమాండెంట్ మృతి సహా పలు ప్రమాదాలు చోటుచేసుకోవడాన్ని ప్రస్తావిస్తూ పలువురు రాసిన లేఖలను హైకోర్టు సుమోటో ప్రజాప్రయోజన వ్యాజ్యంగా నమోదు చేసింది. మంగళవారం ఇది తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ శాంకోసీ, జస్టిస్ చలపతిరావుల ధర్మాసనం ఎదుట విచారణకు వచ్చింది. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ ముసాయిదా బిల్లును పరిశ్రమలు, వాణిజ్య శాఖలకు పంపించామని. బిల్లు రూపకల్పనకు మరో రెండునెలల సమయం పట్టే అవకాశం ఉన్నట్లు చెప్పారు. ధర్మాసనం స్పందిస్తూ పిటిషనర్ల న్యాయవాదులు పంపిన మార్గదర్శకాలను పరిశీలించి.. అవి బిల్లులో లేకపోతే చేర్చాలని సూచించింది.

గత రెండు తుపాన్లతో పోలిస్తే అక్వాన్ ప్రభావం ఎక్కువగా ఉండొచ్చు: పవన్ కల్యాణ్



2లో

రాష్ట్రంపై మరో ప్రకృతి విపత్తు విరుచుకుపడే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందస్తు రక్షణ చర్యలను ముమ్మరం చేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన అక్వాన్ తుపాను ప్రభావం రానున్న రోజుల్లో రాష్ట్రంపై తీవ్రంగా ఉండనుందన్న హెచ్చరికల నేపథ్యంలో, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా (ఆర్.డబ్ల్యూ.ఎస్) విభాగాల అధికారులు పూర్తిస్థాయిలో సన్నద్ధంగా ఉండాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. మంగళవారం ఆయన తన క్యాంపు

- ఈ నెల 20న నెల్లూరు నుంచి తుని మధ్య తీరం దాటనున్న అక్వాన్ తుపాను
- తీరం దాటే సమయంలో గంటకు 120 నుంచి 145 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు
- తీర ప్రాంత ప్రజలను వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని పవన్ కళ్యాణ్ ఆదేశం
- వరి చేతికొచ్చే సమయంలో రైతులకు అండగా నిలవాలని యంత్రాంగానికి పిలుపు
- తుపాను ప్రభావం తగ్గే వరకు అధికారులు గ్రామాల్లోనే క్షేత్రస్థాయిలో ఉండాలని స్పష్టీకరణ

ముఖ్యమంత్రిని పెళ్లికి పిలిస్తే ఇలాంటి కథనం వేస్తారా?: సాక్షిపై లోకేశ్ ఫైర్



- వైఎస్ షర్మిలపై సాక్షి మీడియా కథనాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి నారా లోకేశ్
- పెళ్లికి పెద్దలను ఆహ్వానించడం కనీస మర్యాద, మన సంస్కృతి అని వెల్లడి
- రాజకీయ విభేదాలు ఉన్నా ప్రాథమిక విలువలు కోల్పోకూడదని హితవు
- మహిళలపై వ్యక్తిగత దాడులకు ఆంధ్రప్రదేశ్‌లో తావు లేదని స్పష్టీకరణ
- శుభకార్యం సందర్భంగా వైఎస్ షర్మిల కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి

2లో

రేపు రాష్ట్రానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



2లో

సీఎం రేవంత్‌తో కలిసి ఐఆర్‌సీ సదస్సు ప్రారంభోత్సవం

సమ్మక్క సాగర్ బ్యారేజీకి త్వరలోనే ఎన్ఓసీ!

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై నిర్మించిన బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీకి అవసరమైన నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ)ను వెంటనే జారీ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయిని కోరారు. ఈ మేరకు నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రితో సమావేశమై ప్రాజెక్టు ప్రాధాన్యతను వివరించారు.

సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ సీఎం

సమ్మక్క సాగర్ బ్యారేజీకి ఎన్ఓసీ జారీ చేసే విషయంలో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. ఎన్ఓసీ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశాలున్నాయని రేవంత్ రెడ్డి వివరించారు. బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతులు ఇవ్వడంతో పాటు ప్రాజెక్టుకు సంబంధించిన మిగిలిన అనుమతుల ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ముంపు తగ్గించేందుకు నిర్మాణ స్థలం మార్పుతొలుత కాంతనపల్లి వద్ద ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు నిర్మాణంతో 11,408 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశారు. 17 ఆదివాసీ గ్రామాలపై ప్రభావం పడే ప్రమాదం ఉండటంతో పాటు భద్రత, మౌలిక సదుపాయాల సమస్యలు తలెత్తే అవకాశం ఉందని గుర్తించారు. దీంతో ముంపు ప్రభావాన్ని తగ్గించేందుకు బ్యారేజీ నిర్మాణ ప్రాంతాన్ని తుపాకులగూడెంకు మార్చారు.

ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయన నివేదిక

ప్రాజెక్టుపై అధ్యయనం చేయాలని ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరడంతో తెలంగాణ ప్రభుత్వం రూ.9.883 కోట్లను ఏప్రిల్‌లోనే చెల్లించింది. ఐఐటీ ఖరగ్‌పూర్ తన అధ్యయన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమర్పించింది. తుపాకులగూడెం వద్ద బ్యారేజీ నిర్మాణం వల్ల ఛత్తీస్‌గఢ్‌లో సుమారు 33 ఎకరాల భూమి మాత్రమే ముంపునకు గురవుతుందని నివేదికలో వెల్లడైంది. భారీ వరదల సమయంలోనూ ప్రభావిత ప్రాంతం 100 ఎకరాలకు మించదని అధ్యయనంలో తేలింది.

6.94 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్తయింది. బ్యారేజీ పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద 6.94 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉంది. కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలను తీర్చేందుకు గోదావరి జలాలను వినియోగించాలన్నది ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం.

పరిహారం చెల్లించేందుకు తెలంగాణ సిద్ధం

ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరిహారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబంధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిర్మాణం పూర్తయిన బ్యారేజీని ప్రజా ప్రయోజనాలకు వినియోగంలోకి తీసుకురావాలంటే ఎన్ఓసీతో పాటు మిగిలిన అనుమతులు కీలకమని పేర్కొంటూ వాటిని త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు.

పరకాల కాంగ్రెస్ నాయకుల్లో అంతర్ మదనం ...

గత అసెంబ్లీ ఎన్నికల ముందు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన నాయకులకు పదవులతో పాటు పనులు అప్పగించడం పూర్వం నుండి కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న నాయకులకు జీర్ణం కావడం లేదు. పరకాల నియోజకవర్గంలోని పరకాల ,దామెర , ఆత్మకూర్, నడికుడ మండలాల్లో వర్గ విభేదాల మూలంగా కొందరు పూర్వం నుండి కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా గా పనిచేసిన గత ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులుగా మండలంలో క్రియాశీలకంగా పనిచేసిన నేతలు మొదలుకొని గ్రామస్థాయి కమిటీలలో పనిచేసిన వారు సైతం వర్గాలుగా ఏర్పడి కొందరు తమకు పార్టీకి సంబంధించిన సమాచారం అందించడం లేదని, మరికొందరు తమకు పదవులు లభించడం లేదని కాంగ్రెస్ పార్టీ కోసం సర్పంచులు ఎంపీటీసీలుగా పోటీ చేసి లక్షల్లో ఖర్చు చేసుకొని గెలిచిన ఓడిన అభ్యర్థులు తమకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం గ్రామ కమిటీలను ఎంపిక చేయగా ఒక్కొక్క గ్రామ కమిటీకి అధ్యక్షునిగా ఇద్దరి నుండి ముగ్గురు పేర్లు పరిశీలనకి రావడం అభిప్రాయాల సేకరించడం అందులో ఒకరికి పదవి లభించగా మిగతా వారికి రాకపోవడం పదవి వచ్చిన నాయకులు ఇతర నాయకులకు కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం అందజేయకపోవడం మండల కమిటీ సైతం గతంలో లాగా ప్రతి గ్రామము నుండి నలుగురు ఐదుగురు సభ్యులకు సమాచారం అందించాలని ఆనవాయితుండగా ప్రస్తుతం తమకు ఎలాంటి సమాచారం అందడం లేదని కేవలం వాట్సాప్ గ్రూప్ సమావేశానికి రావాల్సిన పరిస్థితి ఏర్పడిందని కాంగ్రెస్ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పరకాల నియోజకవర్గంలో గ్రామాలలో వర్గాలుగా ఏర్పడడం గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ పార్టీలో అన్ని రకాలుగా సౌకర్యాలు నజరానాలు పదవులు అందుకున్న నేతలు టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి రావడం అందులో కొందరికి ఆంగబలం, ఆర్థిక బలం ,ఉండడం గ్రామాలలో కాంగ్రెస్ పార్టీని వారు శాసించే స్థాయిలో ఉండడం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలోకి పనిచేస్తున్న వారు జీర్ణించుకోలేకపోతున్నారని కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలుస్తుంది. దాంతో కొందరు గ్రామ , మండల స్థాయి నేతలు కాంగ్రెస్ పార్టీపై ఉన్న మమకారంతోనే తాము పార్టీలో కొనసాగుతున్నామని అయినప్పటికీ తమను చిన్నచూపు చూస్తున్నారని తమకు పనులు కావాలంటే టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులను తీసుకొని వెళ్తేనే పనులు అవుతున్నాయని ఆందోళన చెందుతున్నారు. ఇటీవల నడికుడ మండలం కమిటీలో ప్రకటించిన వారిలో ఒక ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగి ఉండి అతను ప్రభుత్వం నుండి పెన్షన్ పొందుతున్న నేతను రెండు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకుడిని మండల ప్రధాన కార్యదర్శిగా ప్రకటించడం కాంగ్రెస్ నాయకులు సమాచారం.

నడికూడ మండలం చర్లపల్లి మాజీ సర్పంచ్ సస్పెన్షన్ తో మండలంలో నేతల ఆగ్రహం ...

నడికుడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సర్పంచ్ గా ఎన్నికైన చాడ తిరుపతి రెడ్డిని గత కొన్ని నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని కారణంతో సస్పెండ్ చేయడం మరికొందరిని సైతం కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నారని నేపథ్యంలో మండలంలోని కాంగ్రెస్ నేతల్లో అంతర్ మదనం మొదలైనట్టు సమాచారం. మండలంలోని కీలక నేతగా ఉన్న ఒక నేత గ్రామాలలో వర్గ విభేదాలను పెంచి పోషిస్తున్నారని దాంతో కాంగ్రెస్ పార్టీ నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని పలువురు ఆందోళన చెందుతున్నారు. గత కొన్ని రోజుల క్రితం నడికుడ మండలంలోని ఒక గ్రామానికి చెందిన సర్పంచిని ఆ కీలక నేత పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి వద్దకు తీసుకొని వెళ్ళాడని సమాచారం తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు తమకు తెలువకుండా , సంప్రదించకుండా టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ఏ విధంగా ఎమ్మెల్యే దగ్గరికి తీసుకొని వెళ్తారని జిల్లా నియోజకవర్గ నేతల వద్ద ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తుంది. గత మూడు సంవత్సరాల క్రితం పరకాల నియోజకవర్గంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఉన్నటువంటి ప్రస్తుతం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇనుగాల వెంకట్రామిరెడ్డికి నియోజకవర్గం లోని గ్రామాల వారిగా గట్టిపట్టు ఉంది. గత కొన్ని నెలల క్రితం జరిగిన పరకాల లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ సమావేశంలో మండల అధ్యక్షుడు తో పాటు నియోజకవర్గ స్థాయి నేతలు సమావేశంలో పాల్గొనగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇనిగల వెంకట్రామిరెడ్డికి అనుమతి లేకపోవడం ఆయన ముఖ్యమంత్రి సభకు వెళ్లకపోవడం గతంలోనే జిల్లా వ్యాప్తంగా చర్చని అంశంగా మారింది. ప్రధానంగా పరకాల నియోజకవర్గం లో

కొండ, ఇనిగాల, రేవూరి వర్గాలు కలిసి పనిచేయకపోతే రాబోవు ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి షాక్ తగులుతుందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం...

ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు..

అధికారులను ఆదేశించారు. ఈ నెల 19న సిద్ధిపేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో ఇందిరమ్మ బీమా దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఇందిరమ్మ బీమా, ఇందిరమ్మ చీరల పంపిణీ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి తన నివాసంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పథకం అమలుకు అవసరమైన ఏర్పాట్లు, లబ్ధిదారుల ఎంపిక, ఇప్పటికే అమలవుతున్న బీమా పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా

ఇందిరమ్మ బీమా ద్వారా రాష్ట్రంలోని కోటి కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం సూచించారు. ఈ పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా కల్పించనున్నారు. ఉపాధి హామీ కూలీలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన అనేక కుటుంబాలకు ఈ పథకం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల పరిధిలో అమలవుతున్న బీమా పథకాల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కొన్ని పథకాల్లో జీవిత బీమా కింద రూ.2 లక్షలు, ప్రమాద బీమా కింద రూ.10 లక్షల వరకు ప్రయోజనాలు అందుతున్నాయని తెలిపారు.

పాత బీమా ప్రయోజనాలు కొనసాగించాలి

వివిధ శాఖల్లో అమలవుతున్న బీమా పథకాలను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం లబ్ధిదారులకు అందుతున్న ప్రమాద బీమా ప్రయోజనాల్లో ఎలాంటి మార్పు ఉండకూడదని స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల జీవిత బీమా ఉన్న పథకాలను ఇందిరమ్మ బీమాతో అనుసంధానించి, ఆ మొత్తాన్ని ఐదు లక్షల రూపాయలకు పెంచాలని సూచించారు.ఇప్పటికే ప్రభుత్వ బీమా పథకాల ద్వారా భద్రత పొందుతున్న వారిలో ఒక్కరికి కూడా ప్రయోజనం దక్కకుండా పోకూడదని అధికారులకు స్పష్టం చేశారు.

అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరలు

సిద్ధిపేట సభలోనే ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని అర్హులైన ప్రతి మహిళకు చీర అందేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. చీరలను ఆలస్యం చేయకుండా అన్ని జిల్లాలకు తరలించాలని సూచించారు. పంపిణీ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. చీరల పంపిణీలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి

ఇందిరమ్మ బీమా పథకంపై ప్రజలకు విస్తృతంగా సమాచారం అందించాలని సీఎం సూచించారు. దరఖాస్తు పత్రాలను గ్రామస్థాయిలో అందుబాటులో ఉంచాలని, పథకం ప్రయోజనాలు,

దరఖాస్తు విధానంపై జిల్లా కలెక్టర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.ఈ సమీక్షలో సీఎంవో ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎంవో ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, సీఎంవో కార్యదర్శి మానిక్ రాజ్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, సీఎం ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాజీవ్, సోనియాల అనుబంధంపై వ్యాఖ్యలు..

రాహుల్ చేసిన ఈ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలు, చర్చలు మొదలయ్యాయి. ఈ పరిణామాలపై స్పందించిన రాహుల్ గాంధీ, మంగళవారం 'ఎక్స్' వేదికగా ఒక పోస్ట్ చేశారు. పవిత్ర నందిపై శివపార్వతులు కలిసి ఆసీనులైనట్లు ఉన్న ఒక పురాతన ఆలయ శిల్పం చిత్రాన్ని ఆ పోస్ట్‌కు జతచేశారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ స్పందిస్తూ.. "బీజేపీ, ఆర్ఎస్ఎస్ మద్దతుదారుల హృదయాల్లో భయం, కోపం, విద్వేషం గూడుకట్టుకున్నాయి. అవి వారిని ప్రేమను అనుభూతి చెందకుండా, వ్యక్తపరచకుండా అడ్డుకుంటున్నాయి. ఒక నిజమైన హిందువుగా వారిని ఈ వలయం నుంచి విముక్తులను చేయడం నా బాధ్యత. తద్వారా వారు కూడా తమ జీవితాల్లో అద్భుతమైన ప్రేమ, అనుబంధాల సౌందర్యాన్ని, ఆనందాన్ని అనుభవించడం ప్రారంభిస్తారు... సత్యం శివం సుందరం" అని పేర్కొన్నారు.

తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే అయితే.. ఆత్మకథలో ఎందుకు రాయలేదు?:

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియా గాంధీని లక్ష్యంగా చేసుకుని సూటి ప్రశ్న సంధించారు. సోనియా గాంధీ గుండెల్లో తెలంగాణ ఉంటే, ఆమె రాసిన 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' ఆత్మకథలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రస్తావన ఎందుకు లేదని నిలదీశారు. 'తెలంగాణ ఇచ్చింది సోనియమ్మే' అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రం సోనియా గాంధీ దయాభిక్ష కాదని, అది తెలంగాణ ప్రజల పోరాట ఫలితమని కేటీఆర్ స్పష్టం చేశారు. తాజాగా ఆయన ఎక్స్ వేదికగా ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు తెలంగాణ ఉద్యమ కాలం నాటి జ్ఞాపకాలను కేటీఆర్ గుర్తు చేసుకున్నారు. ఉద్యమంలో భాగంగా 2011 నవంబర్ 16 నుంచి 21 వరకు తాను చేపట్టిన పాదయాత్రకు 15 ఏళ్లు పూర్తయినట్లు తెలిపారు. ఉద్యమ నాయకుడు కేసీఆర్ పిలుపు మేరకు ఆరు రోజుల పాటు సాగిన ఆ పాదయాత్ర తనకు ఓ గొప్ప జ్ఞాపకమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే ఉద్యమ చరిత్రను ప్రస్తావిస్తూ, సోనియా గాంధీపై, కాంగ్రెస్‌పై ఆయన ఈ విమర్శలు చేసినట్లు స్పష్టమవుతోంది.

పోటీ కాదు, సహకారమే మన భవిష్యత్తు: ఆసియాన్ సదస్సులో ప్రధాని మోదీ

భారత్ అభివృద్ధి, ఆసియాన్ దేశాల శ్రేయస్సు ఒకదానితో ఒకటి గాఢంగా ముడిపడి ఉన్నాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇరుపక్షాల భవిష్యత్తును పోటీతత్వం కాకుండా సహకారం నిర్దేశించాలని ఆయన పిలుపునిచ్చారు. మనీలాలో జరిగిన 23వ ఇండియా-ఆసియాన్ సదస్సులో మోదీ ప్రసంగించారు.భారత్, ఆసియాన్ దేశాలు కలిస్తే ప్రపంచ జనాభాలో దాదాపు నాలుగో వంతు ఉంటాయని మోదీ గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో మన భవిష్యత్తును పోటీతో కాకుండా సహకారంతో తీర్చిదిద్దుకోవడం చాలా అవసరమన్నారు. రాబోయే సంవత్సరాల్లో 'వికసిత భారత్ 2047', 'ఆసియాన్ కమ్యూనిటీ విజన్ 2045' మన ఉమ్మడి ఆకాంక్షలను సాకారం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.గత కొన్నేళ్లుగా తమ 'యాక్ట్ ఈస్ట్' విధానం భారత్-ఆసియాన్ సంబంధాలకు కొత్త ఊపునిచ్చిందని మోదీ తెలిపారు. తమ భాగస్వామ్యం కేవలం సాంస్కృతిక వారసత్వానికే పరిమితం కాకుండా, డిజిటల్, రక్షణ, అంతరిక్షం వంటి కొత్త రంగాల్లోకి విస్తరిస్తోందని వివరించారు. 2014 నుంచి ప్రజా సంబంధాలను బలోపేతం చేసేందుకు 100కు పైగా కార్యక్రమాలు చేపట్టామని, 250 క్విక్ ఇంపాక్ట్ ప్రాజెక్టులు ప్రారంభించామని, 10,000కు పైగా స్కిల్ బిల్డింగ్ స్కాలర్‌షిప్‌లు అందించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రపంచం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని, శాంతి, స్థిరత్వం గతంలో కంటే ఇప్పుడు ఎంతో అవసరమని మోదీ అన్నారు. ఈ నేపథ్యంలో 'మన భవిష్యత్తును కలిసి నిర్మించుకుందాం' అనే ఈ ఏడాది సదస్సు థీమ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని చెప్పారు. ఈ సందర్భంగా, సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ రొమాల్డెజ్ మార్కోస్ జూనియర్‌కు మోదీ అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

ముఖ్యమంత్రిని పెళ్లికి పిలిస్తే ఇలాంటి కథనం వేస్తారా?: సాక్షిపై లోకేశ్ ఫైర్

ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలను ఉద్దేశించి సాక్షి మీడియా ప్రచురించిన కథనంపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దలను శుభకార్యానికి పిలవడం మన సంస్కృతి అని, అలాంటి అంశంపై ఒక మహిళను కించపరిచేలా కథనాలు రాయడం ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా సాక్షి తీరును తీవ్రంగా తప్పుపడుతూ ఓ ప్రకటన విడుదల చేశారు.కుటుంబంలో జరిగే పెళ్లి వేడుకకు పెద్దలను ఆహ్వానించడం కనీస మర్యాద, మన సంప్రదాయమని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సీఎం చంద్రబాబును వైఎస్ షర్మిల స్వయంగా కలిసి ఆహ్వాన పత్రిక ఇవ్వడంపై సాక్షి మీడియా ఇచ్చిన కథనం ఒక మహిళ ఆత్మగౌరవాన్ని దిగజార్చేలా ఉందని మండిపడ్డారు. ఇలాంటి బాధ్యతారాహిత్య కథనాలను సమాజం ఎప్పటికీ ఆమోదించదని అన్నారు.ప్రజా జీవితంలో రాజకీయంగా ఎన్ని తీవ్ర విభేదాలు ఉన్నప్పటికీ, సమాజంలో ఉండే ప్రాథమిక మానవ విలువలను ఎట్టిపరిస్థితుల్లోనూ కోల్పోకూడదని లోకేశ్ హితవు పలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం ఒక మహిళపై ఇలా వ్యక్తిగత దాడులకు పాల్పడటం అత్యంత హేయమైన చర్య అని, ఇలాంటి సంస్కృతికి ఆంధ్రప్రదేశ్‌లో ఎలాంటి తావు లేదని ఆయన స్పష్టం చేశారు. బాధ్యతారహితంగా వ్యవహరించిన సాక్షి మీడియా వైఖరిని గట్టిగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇదే సమయంలో, ఈ శుభకార్యం సందర్భంగా వైఎస్ షర్మిలకు, ఆమె కుటుంబ సభ్యులకు మంత్రి నారా లోకేశ్ తన శుభాకాంక్షలు తెలియజేశారు. కాగా, సాక్షి కథనంపై తీవ్ర మనస్తాపానికి గురైన వైఎస్ షర్మిల సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆవేదనాభరిత ట్వీట్‌ను కూడా లోకేశ్ తన పోస్టులో పంచుకున్నారు.

గత రెండు తుపాన్లతో పోలిస్తే అక్వాన్ ప్రభావం ఎక్కువగా ఉండొచ్చు: పవన్ కల్యాణ్

కార్యాలయంలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.వాతావరణ శాఖ తాజా నివేదికల ప్రకారం, అక్వాన్ తుపాను ఈ నెల 20వ తేదీన నెల్లూరు - తుని మధ్య తీరం దాటే అవకాశం ఉంది. ఆ సమయంలో తీరం వెంబడి గంటకు 120 నుంచి 145 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని అధికారులు ఉప ముఖ్యమంత్రికి వివరించారు. తుపాను ప్రభావంతో నవంబర్ 19, 20 తేదీల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు సంభవించే అవకాశముందని తెలిపారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, గత నెల రోజుల వ్యవధిలో అర్నల్, మురసు తుపాన్లు రాష్ట్రాన్ని తాకాయని, అయితే వాటితో పోలిస్తే అక్వాన్ తీవ్రత చాలా ఎక్కువగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత రెండు తుపాన్ల సమయంలో ప్రభుత్వం తీసుకున్న పటిష్ఠమైన చర్యల వల్ల ప్రాణనష్టం జరగలేదని, ఇదే స్ఫూర్తితో అక్వాన్ తుపానును ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని, తీర ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల ప్రజలను తక్షణమే సురక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాల్లో ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.గ్రామీణ ప్రాంతాల్లో వరి పంట చేతికి వచ్చే కీలక సమయంలో ఈ తుపాను రావడం దురదృష్టకరమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. రైతుల పంట నష్టాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించేందుకు పంచాయతీరాజ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సహకరించాలని, కోతకు వచ్చిన పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రైతులకు అండగా ఉండాలని సూచించారు. గత తుపాన్ల ధాటికి రాష్ట్రంలో దాదాపు 520 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు దెబ్బతిన్నాయని, ప్రస్తుతం అక్వాన్ వల్ల రోడ్లపై చెట్లు విరిగిపడినా లేదా ఇతర నష్టాలు జరిగినా యుద్ధప్రాతిపదికన రాకపోకలను పునరుద్ధరించాలని ఆదేశించారు. విద్యుత్ స్తంభాలు నేలకొరిగితే వెంటనే విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టేలా ఆ శాఖతో సమన్వయం చేసుకోవాలన్నారు. మత్స్యకారులు ఎట్టి పరిస్థితుల్లోనూ వేటకు వెళ్లకుండా కఠిన నిబంధనలు అమలు చేయాలని, సామాన్య ప్రజలు కూడా బీచ్‌ల వైపు వెళ్లకుండా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఇటీవల తుపాను గాలుల్లో చిక్కుకుని తమిళనాడు మత్స్యకారులు ప్రాణాలు కోల్పోయిన విషాదకర సంఘటనను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. ప్రజల ప్రాణరక్షణకే ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని, రెవెన్యూ, పోలీస్, విద్యుత్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ తుపాను ప్రభావం పూర్తిగా తగ్గేంత వరకు అధికారులంతా గ్రామాల్లోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షించాలని పవన్ కల్యాణ్ ఆదేశించారు.

రేపు రాష్ట్రానికి కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ గురువారం రాష్ట్రానికి రానున్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో నిర్వహించే 85వ ఇండియన్ రోడ్ కాంగ్రెస్(ఐఆర్‌సీ) సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొంటారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి ఉదయం 11.30 గంటలకు సదస్సును ప్రారంభించి.. కీలక ఉపన్యాసం చేయనున్నారు. కాగా సదస్సులో రాష్ట్రానికి సంబంధించి కీలక ప్రకటనలు ఉండే అవకాశం ఉందని తెలిసింది. మధ్యాహ్నం 1 గంటకు తెలంగాణకు మంజూరైన జాతీయ రహదారుల నిర్మాణాలు, వాటి పురోగతిపై కేంద్రమంత్రి ప్రత్యేకంగా సమీక్షించనున్నారు.

హైదరాబాద్‌లో 1,200 సీట్ల ఈఎస్ఐ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ప్రారంభం

హైదరాబాద్‌లో అమెరికా ఫైనాన్షియల్ టెక్నాలజీ సంస్థ ూజుX కొత్త సెంటర్

ఇప్పటికే 800 మంది నియామకం, భవిష్యత్తులో మరింత విస్తరణ

గ్లోబల్ ఫైనాన్స్ టెక్‌కు హైదరాబాద్ అడ్డాగా మారిందన్న మంత్రి శ్రీధర్ బాబు

ఏఐ, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ విభాగాల్లో సేవలు అందించనున్న కేంద్రం

గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ల (జీసీసీ) హబ్‌గా హైదరాబాద్ నగరం తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది. అమెరికాకు చెందిన ప్రముఖ ఫైనాన్షియల్ టెక్నాలజీ, ఆపరేషన్స్ సంస్థ 'ఎస్ఈఐ' నగరంలో తన నూతన గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్‌ను ప్రారంభించింది. హైటెక్ సిటీలో 1,200 మంది ఉద్యోగుల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు.సుమారు 1.37 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ సెంటర్‌ను నిర్మించారు. ప్రస్తుతం ఇక్కడ 800 మంది నిపుణులు విధులు నిర్వహిస్తుండగా, భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింత పెంచాలని కంపెనీ యోచిస్తోంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి కీలక రంగాలలో ఈ కేంద్రం తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు వెన్నెముకగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, దేశానికి ముంబై ఆర్థిక రాజధాని అయితే, ప్రపంచ ఆర్థిక మార్కెట్లకు అవసరమైన సాంకేతికతను హైదరాబాద్ అందిస్తోందని కొనియాడారు. నగరంలో ఇప్పటికే 500కు పైగా జీసీసీలు ఉన్నాయని, కొత్తగా ఏర్పాటవుతున్న బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సేవల జీసీసీలలో సగాన

సహకార వ్యవస్థ బలోపేతం తోనే ఆర్థిక అంతరాల తగ్గింపు

- దక్షిణభారతంలో అతి పెద్ద అర్బన్ బ్యాంక్ గా విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు

- దేశంలోని 1,433 అర్బన్ బ్యాంకుల్లో షేర్ క్యాపిటల్లో మొదటి స్థానం

- తెలుగు రాష్ట్రాల్లో 62 బ్రాంచ్ లతో సామాన్యులకు సేవలు

- గత ఏడాది ఆర్జించిన నికర మిగులు (లాభం) రూ.66.15 కోట్లు

- ఈ ఆర్థిక సంవత్సరం కార్యకలాపాల లక్ష్యం రూ.9,500 కోట్లు

- ఐదేళ్ళలో నంద్యాల బ్రాంచ్ ద్వారా రూ.100 కోట్ల లావాదేవీల లక్ష్యం

- ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ జె.వి. సత్యనారాయణ మూర్తి

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 17 (నంది పత్రిక)

సమాజంలో రోజు రోజుకూ పెరుగుతున్న ఆర్థిక అంతరాల తగ్గింపునకు సహకార వ్యవస్థ బలోపేతమే పరిష్కార మార్గమని ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ జె.వి. సత్యనారాయణ మూర్తి అన్నారు. నంద్యాల పట్టణం పద్మావతినగర్ లో శివశక్తి గ్యాస్ ఏజెన్సీ బిల్డింగ్ 1వ అంతస్తు, న్యూక్లియస్ జూనియర్ కాలేజీ, మహారాజా హోటల్ ఎదురుగా నంద్యాల నందు బ్యాంకు 63వ నూతన శాఖను 19వ తేదీ గురువారం జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా, జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్ తదితర ప్రముఖుల చేత ప్రారంభించనున్నట్లు చైర్మన్ జె.వి. సత్యనారాయణ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం బ్యాంకు ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో బ్యాంకు చైర్మన్ జె.వి. సత్యనారాయణమూర్తి, డైరెక్టర్లు చెరువు ఆదినారాయణశాస్త్రి, చిన్నం కోటేశ్వరరావు, నన్నపనేని అంజయ్య, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచాళ్ల రామకృష్ణారావు, బ్యాంకు సిఇఓ వివిబి వరలక్ష్మిలు పాల్గొన్నారు. చైర్మన్ జె.వి. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ సమాజంలో కోటీశ్వరుల జాబితా పెరుగుతుంటే, మరో వైపు సామాన్యుల ఆర్థిక స్థితిగతులు రోజు రోజుకూ దిగజారడం ఆందోళన కలిగిస్తున్నదన్నారు. ఈ దేశంలో పేద, మధ్య తరగతి వర్గ ప్రజల ఆర్థిక అవసరాలకు సహకార అర్బన్ బ్యాంకులు బాసటగా నిలుస్తున్నాయన్నారు. విశాఖలో 1916 ఫిబ్రవరి 5న కార్యకలాపాలు ప్రారంభించిన ది విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ నేడు తెలుగు రాష్ట్రాల్లో 62శాఖల ద్వారా బహుళ రాష్ట్రాల అర్బన్ బ్యాంకుగా ప్రజలకు సేవలు అందిస్తున్నదన్నారు. భారత దేశ సహకార చిత్రపటంలో నాన్ షెడ్యూల్డ్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల్లో అతి పెద్ద సహకార సూత్రాలను త్రికరణ శుద్ధిగా పాటిస్తూ ప్రత్యేకతను చాటుకుంటోందన్నారు. డిపాజిటర్లను సభ్యులుగా చేర్చడం ద్వారా బ్యాంకు పాలకవర్గ నిర్ణయాల్లో వారిని కూడా భాగస్వాములను చేస్తూ నూతన ఒరవడితో ముందుకు సాగుతున్నదన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో నంద్యాలతో పాటు మరో 5 నూతన శాఖలు ఏర్పాటు చేయనున్నామని, జగ్గయ్య పేట, ఖమ్మం, మదనపల్లి, విశాఖలో మరో 2 శాఖలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అలాగే మరో మూడు బ్యాంకులు మన విశాఖ కో ఆపరేటివ్ బ్యాంకులో విలీనం కానున్నట్లు ఆయన వివరించారు. వాణిజ్య బ్యాంకుల నుంచి ఎటువంటి తోడ్పాటు పొందలేని ప్రజలకు 'విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు' ప్రత్యామ్నాయ బ్యాంకుగా గుర్తింపు సాధించిందన్నారు. 2026 అక్టోబర్ నాటికి డిపాజిట్లు రూ.4,762 కోట్లు, రుణాలు రూ.4,000 కోట్లు కలిపి మొత్తం రూ.8,762 కోట్ల ఆర్థిక కార్యకపాలతో దేశంలోని 1,433 అర్బన్ సహకార బ్యాంకుల్లో గుజరాత్, మహారాష్ట్ర మినహా అతి పెద్ద సహకార బ్యాంకుగా అవిర్భవించిందన్నారు. 1,20,708 మంది సభ్యులు సమకూర్చిన రూ.427.75 కోట్ల మూలధనంతో దేశంలోనే అర్బన్ బ్యాంకులలో మొదటి స్థానంలో ఉందన్నారు.



దేశంలోని అర్బన్ బ్యాంకుల పనితీరును విశ్లేషిస్తూ 'అవుట్ లుక్ ఆన్ అర్బన్ బ్యాంక్స్' పేరుతో ప్రతి సంవత్సరం రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) విడుదల చేసే నివేదిక గత సంవత్సరం ఏప్రియల్ 23వ తేదీన విడుదల చేయగా, దాని ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి దేశంలో మొదటి 15 అర్బన్ బ్యాంకుల్లో విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు ఒకటిగా నిలిచిందన్నారు. బ్యాంకునకు రూ.504.95 కోట్ల రిజర్వు నిధులు ఉన్నట్లు చెప్పారు. 2026 మార్చి నాటికి రూ.66.15 కోట్ల నికర లాభం ఆర్జించగా, సభ్యులకు 10 శాతం చొప్పున రూ. 30.33 కోట్లు డివిడెండ్ రూపంలో చెల్లించినట్లు తెలిపారు. గత 43 ఏళ్ళుగా ఒక్క కరోనా ఏడాది 2019-20 ఆర్థిక సంవత్సరం మినహా (ఆర్బీఐ ఆదేశాల మేరకు) ప్రతి సంవత్సరం సభ్యులకు కనిష్టంగా 10% తగ్గకుండా డివిడెండ్ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంకు పాలకవర్గం యొక్క నిబద్ధతను దృష్టిలో ఉంచుకొని, గడిచిన 33 సంవత్సరాలుగా పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగా జరుగుతున్నాయని, అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ సంవత్సరం కూడా పాలకవర్గ ఎన్నికలు ఏకగ్రీవంగానే జరిగాయన్నారు. ఇప్పటి వరకు 16 సొంత భవనాలు కలిగిన విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంక్ 2026 - 27 ఆర్థిక సంవత్సరంలో విశాఖలోని గాజువాక, విజయవాడ, పిఠాపురంలో నూతన సొంత భవనాల నిర్మాణాలు పూర్తి చేసుకుని ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. నంద్యాల బ్రాంచి ద్వారా రానున్న 5 సంవత్సరాల కాలంలో 100 కోట్ల ఆర్థిక కార్యకలాపాలను లక్ష్యంగా పెట్టుకున్నట్లు బ్యాంకు చైర్మన్ జెవి సత్యనారాయణ మూర్తి వివరించారు.

ట్యూమర్ బాధితురాలికి పూర్వపు విద్యార్థుల సాయం



బండి ఆత్మకూరు నంది పత్రిక నవంబర్ 17: బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న పార్నపల్లె గ్రామానికి చెందిన ట్యూమర్ బాధితురాలు శ్రీజ సునందినికి పూర్వపు విద్యార్థులు ఆర్థిక సాయం అందజేశారు. పార్నపల్లె గ్రామానికి చెందిన కె.వి జనార్ధన శాస్త్రి అనే పూజారి కూతురు శ్రీజ సునందిని కి రెండుసార్లు బ్రెయిన్ ట్యూమర్ ఆపరేషన్ జరిగింది. ఈ కారణంగా పూజారి కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడింది. ఈ విషయాన్ని గుర్తించిన 2001 వ సంవత్సరం పదవ తరగతి పూర్వపు విద్యార్థులు స్పందించారు. పార్నపల్లె గ్రామానికి చెందిన పూర్వపు విద్యార్థి సాయికుమార్ తోటి విద్యార్థులతో కలిసి 16 500 రూపాయలు వసూలు చేశారు. పలు ఫైనాన్స్ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్న శంకర్ ,గోవర్ధన్ ,మదన్మోహన్ ,లింగమయ్య, గోకారి తదితరులు మరో 23 వేల రూపాయలు వసూలు చేశారు. వసూలైన మొత్తం సొమ్మును జనార్ధన శాస్త్రి సోదరుడైన ప్రసన్నకుమార్ కు మంగళవారం అందజేశారు.

నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి

ఖాజీపేట పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఇళయ రాణి



ఖాజీపేట నంది పత్రిక , నవంబర్ 17 జాతీయ నవజాత శిశు వారోత్సవాలు నవంబర్ 15 నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్న సందర్భంగా ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఆరవ ఇళయ రాణి ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బందికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. నవజాత శిశువుల ఆరోగ్య సంరక్షణ, ముఖ్యంగా నెలలు నిండకుండా, తక్కువ బరువుతో జన్మించిన శిశువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ ఏడాది వారోత్సవాల థీమ్ "చిన్న శిశువులు, గొప్ప సామర్థ్యం: వారి భవిష్యత్తును రక్షించడానికి తదుపరి సంరక్షణలో పెట్టుబడి పెట్టండి" అని డాక్టర్ ఇళయ రాణి తెలిపారు.ఆసుపత్రుల నుంచి డిశ్చార్జ్ అయిన నెలలు నిండకుండా జన్మించిన, తక్కువ బరువుతో పుట్టిన, అనారోగ్యంతో బాధపడిన శిశువులకు నిరంతర వైద్య పర్యవేక్షణ అందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. శిశువుల బరువు పెరుగుదల, తల్లిపాలివ్వడం, పోషకాహారం, కంగారూ మదర్ కేర్‌తో పాటు అవసరమైన టీకాలు సకాలంలో అందేలా చూడాలని సూచించారు. ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సమన్వయంతో గృహ సందర్శనలు నిర్వహించి శిశువుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలని ఆదేశించారు. శిశువుల్లో ప్రమాద సంకేతాలు, ఎదుగుదలలో జాప్యం గుర్తించిన వెంటనే వైద్య సేవలు, అవసరమైన రిఫరల్ అందించాలని తెలిపారు. అదేవిధంగా నెలలు నిండకుండా పుట్టిన శిశువులకు కంటి, వినికిడి పరీక్షలు సకాలంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి. నాగభూషణం, సూపర్‌వైజర్లు ఏ. శోభన్ బాబు, ఆరోగ్య కార్యకర్తలు, సీహెచ్ఓలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారుల కుంచెల్లో సృజనాత్మక కళావైభవం

బాల అకాడమీ బాలల ప్రతిభకు ఎస్ బి ఐ లైఫ్ , వాసవి జాగృతి వారి ప్రోత్సాహం - బహుమతుల ప్రధానం రంగుల్లో మెరిసిన చిన్నారుల ప్రతిభ..

బాల అకాడమీలో చిత్రలేఖన విజేతలకు బహుమతుల ప్రదానం!



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 17 (నంది పత్రిక) బాల అకాడమీ పాఠశాలలో విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారి కళాత్మక ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో ఎస్‌బీఐ లైఫ్ మరియు వాసవి జాగృతి నవనంది క్లబ్, నంద్యాల వారి ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమలోని చిత్రకళా నైపుణ్యాన్ని అద్భుతంగా ప్రదర్శించారు.

ఈ సందర్భంగా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.


కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్ననాటి నుంచే మంచి విలువలను అలవర్చుకుంటూ, క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడుపుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జీవితంలో లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమలోని ప్రతిభను గుర్తించి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని విద్యార్థులకు చక్కటి సందేశాన్ని అందించారు. కేవలం చదువులోనే కాకుండా కళలు, క్రీడలు, ఇతర సృజనాత్మక రంగాల్లోనూ రాణించినప్పుడే విద్యార్థుల సమగ్ర వికాసం సాధ్యమవుతుందని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌బీఐ లైఫ్ బృందం నుండి మేనేజర్ బి. రామకుమార్, పి. అనిల్ కుమార్, పి. శివానంద పాల్గొన్నారు. అదేవిధంగా వాసవి జాగృతి నవనంది క్లబ్, నంద్యాల తరఫున ఐసీసీ ఆఫీసర్ పి. అనిల్ కుమార్, ప్రెసిడెంట్ ఎం. సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ వై. మురళీమోహన్, ట్రెజరర్ పి. పుల్లయ్య, కోఆర్డినేటర్ వి. మోహన్ పాల్గొని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్ నరేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల సృజనాత్మకతను గుర్తించి, వారి ప్రతిభకు ప్రోత్సాహాన్ని అందించేందుకు ముందుకు వచ్చిన ఎస్‌బీఐ లైఫ్ బృందానికి, వాసవి జాగృతి నవనంది క్లబ్ సభ్యులకు పాఠశాల యాజమాన్యం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసింది.

నంద్యాలలో విషసంస్కృతికి పోవాలి... మంచి రోజులు వస్తాయి.. ప్రజల ఆశీర్వాదంతో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం..

మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, మహిళా బ్యాంక్ చైర్పర్సన్ నాగిని రవి సింగారెడ్డి...



నంద్యాల ప్రతినిధి. నవంబర్ 17. (నంది పత్రిక): నంద్యాల గడ్డపై కొత్త విష సంస్కృతి అంతం కావాలని, తిరిగి మంచి రోజులు వస్తున్నాయని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో శిల్పా కుటుంబం ఎప్పుడూ ప్రజల వెంటే ఉంటూ విస్తృతంగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. స్థానిక శిల్పా సేవాసమితి కార్యాలయంలో శిల్పా మహిళా సహకార్ బ్యాంక్ ద్వారా లబ్ధిదారులైన 121 మంది మహిళలకు మొత్తం 21లక్షల77 వేల రూపాయల విలువైన ఆర్థిక సహాయం (చెక్కులను) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిరెడ్డి, బ్యాంక్ చైర్‌పర్సన్ నాగిని రవిసింగారెడ్డి హాజరయ్యారు. వీరితో పాటు మహిళా బ్యాంక్ డైరెక్టర్ పూర్ణిమ, మేనేజర్ హరిలీల, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మరియు నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ... గత రెండు దశాబ్దాలుగా శిల్పా కుటుంబం నంద్యాల ప్రజలకు ఎలాంటి ఆశలు ఆశించకుండా నిస్వార్థంగా సేవలు అందిస్తోందని గుర్తుచేశారు. అయితే, తాము చేస్తున్న మంచిని ఓర్వలేక, అభివృద్ధిని అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్న కొందరు వ్యక్తులు తమ 'శిల్పా సహకార్ సూపర్ మార్కెట్' సేవలను అడ్డుకున్నారని మండిపడ్డారు. ఖాళీ చేయించిన ఆ స్థానంలో కేవలం ఆరు నెలల పాటు ఒక్క షాప్‌ను మాత్రమే నిర్వహించడం గమనార్హమని, ఇది తమపై ఉన్న రాజకీయ కక్ష కాదా? అని ప్రశ్నించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో శిల్పా కుటుంబం చేస్తున్న సేవా కార్యక్రమాలను అడ్డుకున్న వారికి ప్రజలు తగిన తీర్పునిచ్చి బుద్ధి చెప్పారన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు ఎప్పుడూ మంచి చేసేవారికే పట్టం కడతారని స్పష్టం చేశారు. రాష్ట్రంలో శిల్పా కుటుంబానికి ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చిందంటే అది కేవలం నంద్యాల ప్రజల దీవెనలు, ఆశీర్వాదాల వలనేనని తెలిపారు. ఈ సంక్షేమ ప్రయాణంలో భాగంగానే శిల్పా మహిళా సహకార్ బ్యాంకును పునఃప్రారంభించి, మహిళలకు రుణాలను అందిస్తున్నామని వెల్లడించారు. బ్యాంక్ ద్వారా రుణాలు పొందిన ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలని, కుటుంబానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. నంద్యాల ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలను అందించేందుకు శిల్పా కుటుంబం మరింత ఉత్సాహంగా ముందుకెళుతుందని స్పష్టం చేశారు.



ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూస్తాం

- ఎంపీడీఓ మేరీ

కొత్తపల్లి - నంది పత్రిక : గ్రామపంచాయతీ ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకొనే ఓటర్లకు పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని అసిస్టెంట్ ఎన్నికల అధికారి దాసరి మేరి సూచించారు. మంగళవారం మండలంలోని గువ్వలకుంట్ల, జి.వీరాపురం, నందికుంట, కొత్తపల్లి గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, టేబుల్లు, నీటివసతి. రూంలు సరిగా ఉన్నాయా లేదా, వికలాంగులకు ఓటు వేసేందుకు వసతులు ఉన్నాయాలేదా అని ఆరా తీశారు. అదేవిధంగా డీప్యూటీ ఎంపీడీఓలో సుబ్బారావు, కే.పీ.ఆర్. శర్మలు గోకవరం, శివపురం, ముసలిమడుగు, ఎర్రమఠం, దుద్యాల, కొక్కెరంచ, ఎదురుపాడు. గుమ్మడాపురం పోలింగ్ స్టేషన్లు పరిశీలించా అన్నివసతులు ఉన్నాయా లేదాఅని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 2 వ తేదిన నిర్వహించే పోలింగ్లో ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు. ప్రశాంతంగా ఓటు హక్కును ఓటర్లను వినియోగించుకోవాలన్నారు



కాకర్ల యువరేఖకు ఓటేయండి.. అభివృద్ధికి పట్టం కట్టండి.

కాకర్ల యువరేఖ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన అభిరుచి మధు.

కూటమితోనే బుర్రారెడ్డిపల్లె గ్రామ సమగ్ర అభివృద్ధి

కేంద్ర, రాష్ట్ర నిధులతో బుర్రారెడ్డిపల్లె గ్రామాన్ని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దుతాం.

గ్రామాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనే తమ అజెండా.

నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షుడు అభిరుచి మధు.

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 17 (నంది పత్రిక) గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బుర్రారెడ్డిపల్లె గ్రామంలో కూటమి పార్టీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. కూటమి తరఫున బరిలో నిలిచిన బీజేపీ అభ్యర్థి కాకర్ల యువరేఖ గెలుపే ధ్యేయంగా నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ప్రతి వీధిలో పర్యటిస్తూ, ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లను ఆప్యాయంగా పలకరించారు. పంచాయతీ ఎన్నికల్లో కాకర్ల యువరేఖకు తమ అమూల్యమైన ఓటు వేసి, అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామస్థులను అభ్యర్థించారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి అజెండా ఈ సందర్భంగా నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షుడు అభిరుచి మధు మాట్లాడుతూ.. పల్లెల సమగ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. బుర్రారెడ్డిపల్లె పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పన, సీసీ రోడ్ల నిర్మాణం, మెరుగైన డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్యల శాశ్వత పరిష్కారానికి కాకర్ల యువరేఖ కట్టుబడి ఉన్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రత్యేక నిధులు రాబట్టి, బుర్రారెడ్డిపల్లెను జిల్లాలోనే ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కూటమి బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు.

గ్రామస్థుల నుంచి అపూర్వ స్పందన ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామంలోని పలువురు వృద్ధులు, మహిళలు, యువతతో అభిరుచి మధు మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల్లో కాకర్ల యువరేఖ విజయం సాధించిన వెంటనే గ్రామంలోని ప్రతి సమస్యను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజాసేవ పట్ల అంకితభావం ఉన్న యువరేఖకు గ్రామస్థుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.

సమన్వయంతో పనిచేసి గెలిపించుకుందాం ఎన్నికల ప్రచారంలో కూటమి శ్రేణులంతా పూర్తి సమన్వయంతో పనిచేయాలని అభిరుచి మధు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి ప్రణాళికలను ప్రతి ఓటరుకూ వివరించి, బుర్రారెడ్డిపల్లెలో కాకర్ల యువరేఖకు ఘనవిజయం చేకూర్చాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



రాయలసీమ యూనివర్సిటీ ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల జట్టు అద్భుత ప్రతిభ ద్వితీయ స్థానం కైవసం

సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలకు కళాశాల నుండి ముగ్గురు క్రీడాకారుల ఎంపిక

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 17 (నంది పత్రిక)

రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో జరిగిన ఇంటర్ కాలేజియేట్ క్రికెట్ టోర్నమెంట్‌లో నంద్యాలకు చెందిన శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల (శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల) విద్యార్థులు అత్యుత్తమ క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి ద్వితీయ స్థానాన్ని (రన్నరప్) కైవసం చేసుకున్నారు. ఈ నెల 15 మరియు 16 తేదీలలో ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్రీడా మైదానం వేదికగా ఈ పోటీలు ఎంతో ఉత్సాహభరితంగా, హోరాహోరీగా జరిగాయి. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో రాయలసీమ యూనివర్సిటీ పరిధిలోని ఐదు ప్రముఖ కళాశాలల జట్లు పాల్గొన్నాయి. కర్నూలు నుండి శంకరాస్ డిగ్రీ కళాశాల, శ్రీ సాయి కృష్ణ డిగ్రీ కళాశాల, రాయలసీమ యూనివర్సిటీ క్యాంపస్ జట్టు, ఆదోని నుండి ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల, మరియు నంద్యాల నుండి శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల జట్లు తలపడ్డాయి.

టోర్నమెంట్‌లో రికార్డు స్థాయి ప్రదర్శన:

లీగ్ దశ నుండి ఫైనల్స్ వరకు శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల జట్టు అద్భుతమైన ఆటతీరును కనబరిచింది. ముఖ్యంగా ఈ టోర్నమెంట్ మొత్తంలోనే అత్యధిక స్కోరు (176 పరుగులు) సాధించిన జట్టుగా శ్రీ రామకృష్ణ కళాశాల సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఆల్ రౌండ్ ప్రతిభతో ఆకట్టుకున్న మన జట్టు, రన్నరప్ ట్రోఫీని సొంతం చేసుకోవడం విశేషం.

సౌత్ జోన్ పోటీలకు ముగ్గురు విద్యార్థుల ఎంపిక:

ఈ టోర్నమెంట్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల జట్టు నుండి ముగ్గురు ప్రతిభావంతులైన క్రీడాకారులు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. వచ్చే నెల 17 నుండి 27వ తేదీ వరకు చెన్నై వేదికగా జరగనున్న సౌత్ జోన్ పోటీలలో వీరు రాయలసీమ యూనివర్సిటీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఎంపికైన వారిలో కళాశాల జట్టు కెప్టెన్ మహర్షి టోర్నమెంట్‌లోనే అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచి ప్రత్యేక గుర్తింపు పొందారు.



విజేతగా నిలిచిన క్రీడాకారులను కళాశాల ఆవరణలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యా సంస్థల పెద్దలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు: శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ: విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా క్రీడలలో కూడా తమ ప్రతిభను చాటుకోవడం ఎంతో గర్వకారణం. క్రీడలు విద్యార్థులలో క్రమశిక్షణను, నాయకత్వ లక్షణాలను మరియు మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి. యూనివర్సిటీ స్థాయిలో రెండవ స్థానం సాధించి, సౌత్ జోన్ పోటీలకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం మన సంస్థకు దక్కిన గొప్ప గౌరవం. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ: ఆదోని వేదికగా జరిగిన ఈ పోటీలలో మన విద్యార్థులు కనబరిచిన పోరాట పటిమ అభినందనీయం. టోర్నమెంట్‌లోనే అత్యధికంగా 176 పరుగులు సాధించి మన జట్టు సత్తా ఏంటో నిరూపించారు. క్రీడాకారులకు కావాల్సిన అన్ని రకాల వసతులు, ప్రోత్సాహం అందించడానికి మా యాజమాన్యం ఎల్లప్పుడూ ముందుంటుంది. చెన్నైలో జరగనున్న సౌత్ జోన్ పోటీలలో కూడా మన విద్యార్థులు విజయం సాధించి యూనివర్సిటీకి, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.బి.వి. సుబ్బయ్య మాట్లాడుతూ: కళాశాల జట్టు కెప్టెన్ మహర్షి అత్యధిక వికెట్లు తీసి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడం ఎంతో సంతోషంగా ఉంది. నిరంతర సాధన, పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చని మన విద్యార్థులు నిరూపించారు. ఈ విజయానికి కృషి చేసిన క్రీడాకారులను, వ్యాయామ విద్య విభాగం (ఫిజికల్ డైరెక్టర్) సిబ్బందిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

కురువ సంఘ ము కార్తిక మాస వనభోజన ఆహ్వానం.

22 న ప్రథమ నంది దేవాలయంలో.



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 17 (నంది పత్రిక) ప్రథమ నందీశ్వర స్వామి కళ్యాణ మండపం నందు నాలుగవ కార్తీక మాస వనభోజనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా అధ్యక్షులు , కార్యదర్శి కళ్యే విజయకుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమానికి నంద్యాల పట్టణ మరియు జిల్లా కురువ కుటుంబ సభ్యులు అందరూ హాజరు కావలసిందిగా తెలియజేయడమైనది. వనభోజనా కార్యక్రమం గోడపత్రికను అధ్యక్షులు కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు పాల్గొని బాలాజీ కాంప్లెక్స్ లోని కురువ సంఘ కార్యాలయంలో కరపత్రాని విడుదల చేయడం జరిగినది. ఈ కార్తీకమాస వనభోజనా కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యము మన కుల కుటుంబ సభ్యుల ఐక్యవేదికగా భావించి, ప్రతి ఒక్కరూ కుటుంబ సమేతంగా పాల్గొని విజయవంతం చేయవలసినదిగా అధ్యక్షుడు కైప విజయకిరణ్ గారు కార్యదర్శి కళ్యే విజయ్ కుమార్ గారు మరియు కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమము ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించబడును. పిల్లలకు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి మన కురువ సంఘం తరపున ప్రభుత్వంలో మంత్రివర్యులుగా ఉన్నటువంటి గౌరవనీయులు ఎస్ సవితమ్మ , రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత మరియు జోలి శాఖ మాత్యులు హాజరవుతున్నారు. అలాగే కర్నూల్ పార్లమెంటు సభ్యుడు బస్తిపాడి నాగరాజు మరియు గౌరవనీయులు మాన్వి దేవేంద్రప్ప ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ తో పాటు కైప రాముడు మాజీ మున్సిపల్ చైర్మన్ నంద్యాల, బత్తిని వెంకటరాముడు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కర్నూల్ కురువ శశికళ మాజీ డిప్యూటీ మేయర్ బళ్లారి,గడ్డం రామకృష్ణ రాష్ట్ర వైఎస్ఆర్సిపి కురువ సాధికారిక అధ్యక్షులు, ఎస్ మల్లికార్జున , రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు తోపాటు మన కులానికి సంబంధించిన పెద్దలు పాల్గొనుచున్న సందర్భంగా దృష్టిలో ఉంచుకొని మీరు కూడా మీ కుటుంబ సభ్యులతో కార్యక్రమానికి రావలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాం

ఎఫ్ ఎఫ్ ఎస్ పైన ఎరువుల డీలర్స్ కు అవగాహన.

నూతన ఆప్ ద్వారా ఎరువుల పంపిణీ విధానం.



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 17 (నంది పత్రిక): మండల వ్యవసాయాధికారి జి సుమతి ఆధ్వర్యంలో ఎఫ్ ఎఫ్ ఎస్ ((ఫ్రేమ్ వర్క్ ఆన్ ఫర్టిలైజర్ సేల్స్) పైన రుద్రవరం మండలంలోని ఎరువుల డీలర్స్ కు సమావేశం ఏర్పాటు చేసి ఆప్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈరోజు నుండి ఎరువుల అమ్మకాల విధానంలో నూతన యాప్ (ఎఫ్ ఎఫ్ ఎస్)ద్వారా రైతులకు కొనుగోలు చేయడానికి భారతదేశం మొత్తం అమలు చేయడం జరుగుతున్నది. ఈ విధానంలో రైతులు తమకు కావలసిన ఎరువులను యాప్ ద్వారా కొనుగోలు చేయగలరని ఈ నూతన యాప్ లో దానికి సంబంధించిన వెసులుబాటు కల్పించారని తెలిపారు. డీలర్స్ అందరూ తప్పనిసరిగా వారి ఎరువుల దుకాణంలో హెల్ప్ డెస్క్ పెట్టుకొని రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా యాప్ ద్వారా ఎరువులను పంపిణీ చేయవలసినదిగా ఆదేశించడం అయినది. అలాగే రైతులు కూడా తమకు ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే తమ రైతు సేవా కేంద్రంలోని సిబ్బందిని కలిసి సందేహాలను నివృత్తి చేసుకొని ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులను తీసుకోవాల్సిందిగా కోరడమైనది. ఈ యాప్ మీద ఎటువంటి సందేహాలు అవసరంలేదని గత సంవత్సరంలో మాదిరిగానే నూతన యాప్ లో మరింత స్పష్టంగా పారదర్శకంగా ఎరువులు ఎక్కడెక్కడ అందుబాటులో ఉన్నాయో తామే చూసుకొని ఎరువులను నమోదు చేసుకునే వెసులుబాటు ఈ యాప్ ద్వారా కల్పించడం జరిగింది. ఈ రబీ సీజన్ కు సంబంధించి మండలంలోని అన్ని దుకాణాలలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోగలరని రైతులకు తెలిపారు, ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రాజు, ఫహీమ తబస్సుమ్ పాల్గొన్నారు.

గెలుపే ధ్యేయం.. గ్రామ అభివృద్ధే మా లక్ష్యం..

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తాం.

గతంలో పదవులు లేకున్నా గ్రామ ప్రజల కోసం అనేక కార్యక్రమాలు చేసిన చరిత్ర మాది..

నిత్యం గ్రామంలోనే ఉంటాం.. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతాం

రాయమాల్పురం గ్రామ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థి అల్వకొండ ప్రభావతి



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 17 (నంది పత్రిక) ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తామని నంద్యాల మండలం రాయమాల్పురం గ్రామం సర్పంచ్ బరిలో ఉన్న ఇండిపెండెంట్ అభ్యర్థి ఆల్వకొండ ప్రభావతి, ఆల్వకొండ ప్రేమ్ కుమార్ లు గ్రామ ప్రజలను కోరారు. మంగళవారం గ్రామంలోని వివిధ కుల, మత సంఘాల నాయకులను వారు కలిసి గ్రామ సర్పంచ్ గా మాకు ఒక అవకాశం ఇవ్వాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఆల్వకొండ ప్రేమ కుమార్, ఆల్వకొండ ప్రభావతి లు మాట్లాడుతూ... మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి వెంట గత 20 సంవత్సరాలు నుంచి ఉంటూ గ్రామ ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలు చేశామన్నారు. అయితే ప్రస్తుతం సర్పంచ్ ఎన్నికల్లో శిల్పా కుటుంబం మా కుటుంబానికి మొండి చేయి చూపి సర్పంచ్ టికెట్ ఇవ్వకపోవడంతో గ్రామ ప్రజల నమ్మకం, విశ్వాసంతోనే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నామన్నారు. గతంలో గ్రామంలోని 40 మంది పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇప్పించడంతోపాటు భారత్ ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేసిన ఘనత మాదేనన్నారు. మరి ముఖ్యంగా ప్రభుత్వ సీలింగ్ భూములకు పాస్ పుస్తకాలు ఇప్పించడం, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేపించడం వంటి కార్యక్రమాలు అనేకం చేశామన్నారు. గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్క పింఛన్ దారుడికి పింఛన్ వచ్చే విధంగా కూడా కృషి చేశామన్నారు. గ్రామంలో చిన్న, పెద్ద మరియు కుల మత బేధాలు లేకుండా అందర్నీ కలుపుకొని అందరికీ అందుబాటులో ఉంటున్నాం అనే విషయం గ్రామ ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఎటువంటి పదవులు లేకున్నప్పటికీ గ్రామ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్న మా కుటుంబానికి ప్రస్తుతం వస్తున్న సర్పంచ్ ఎన్నికల్లో గ్రామ ప్రజలంతా అండగా నిలిచి అత్యధిక భారీ మెజారిటీతో గెలిపిస్తారని మేము గ్రామ ప్రజలను వేడుకుంటున్నామన్నరు.

బాల్య వివాహ నిర్మూలన అందరి బాధ్యత.

- ఐసిడిఎస్ సిడిపిఓ శంషాద్ బేగం.

సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్.

బేతంచెర్లనవంబర్17(నందిపత్రిక). బాల్యవివాహాల నిర్మూలన సమాజంలోని అందరి బాధ్యత అని ఐసిడిఎస్ డోన్ సిడిపిఓ శంషాద్ బేగం, బాల సంరక్షణ అధికారి కే శ్రీనివాస్ అన్నారు. బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో మంగళవారం నాడు ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలన లక్ష్యంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బాల్య వివాహ రహిత భారత్ -100 రోజుల అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిడిపివో శంషాద్ బేగం, సంరక్షణ అధికారి శ్రీనివాస్, సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ రాజకుమారి మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి ల ఆదేశాల మేరకు బాల్య వివాహా ముక్త్ భారత్ 100 రోజుల అవగాహన కార్యక్రమం లో భాగంగావిద్య ద్వారానే సమాజం లో గౌరవింపబడుతారని ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని మంచి ఉన్నత స్థానానికి రావాలని కోరారు. బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్థాలను వివరించారు అలాగే పౌష్టిక ఆహారం గురించి వివరించారు. తరువాత సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల హక్కులు 1. జీవించడం 2. రక్షణ 3. అభివృద్ధి 4. భాగస్వామ్య హక్కుల గురించి బాలికలకు వివరించి అలాగే ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి , పోలీస్ హెల్ప్ లైన్100 కి, ఉమెన్ హెల్ప్ లైన్181 నంబర్లకు కాల్ చేసి చెప్పవచ్చు అన్నారు. చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు. ప్రస్తుతం బాలికలు సమాజం ఎదుర్కుంటున్న సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అని వివరించారు. బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా బాగా చదివి ఉన్నత స్థాయి ఉద్యోగులుగా కావాలని తెలిపారు. ఏదైనా సమస్య వస్తే , ఎవరి నుండైనా ఇబ్బంది కలిగితే ధైర్యంగా ఎదుర్కోనే సామర్థ్యం బాలికలలో ఉండాలని సమస్య వచ్చినపుడు దాచకుండా ధైర్యంగా తల్లి తండ్రులకు కానీ ఉపాధ్యాయులకు కానీ చెప్పాలని , బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని , చదువు ద్వారానే సమాజం లో బాలికల గౌరవం పెరుగుతుందని మంచి భవిష్యత్ కొరకు ఆయుధం విద్య మాత్రమే అని వివరించారు. సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ అపరిచితుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని పొగడ్తలకు లొంగకూడదని తెలిపారుపిల్లలకు పౌష్టిక ఆహారం తీసుకోవలసిన ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సోషల్ వర్కర్ నాగజ్యోతి విద్యార్థులు అంగన్వాడి టీచర్లు రాజేశ్వరి, సుబ్బలక్ష్మి, వరాలు, ఉపాధ్యాయులు , మహిళా పోలీసులు పాల్గొన్నారు.

సాగునీటి సమస్యల పరిష్కారంపై మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలిసిన చాపిరేవుల, పాండురంగాపురం రైతులు



నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 17 (నంది పత్రిక) నంద్యాల పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ను చాపిరేవుల మరియు పాండురంగాపురం, సుబ్బారెడ్డి పాలెం, కానాల, పుసులూరు , మిట్నాల గ్రామాలకు చెందిన రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ గ్రామాల పరిధిలోని పంట పొలాలకు సాగునీటి అవసరాల గురించి రైతులు మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుత సాగు పరిస్థితులు, నీటి సరఫరాలో ఎదురవుతున్న ఇబ్బందులపై మంత్రి ఫరూక్ రైతులతో సుదీర్ఘంగా చర్చించారు. రైతుల సమస్యలను ఓపికగా ఆలకించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్ , పంటలకు సకాలంలో సాగునీరు అందేలా సంబంధిత నీటిపారుదల శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ రైతు పక్షపాతిగా ఉండి, అన్నదాతల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తుందని ఆయన భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో చాపిరేవుల, పాండురంగాపురం, సుబ్బారెడ్డి పాలెం, కానాల, పుసులూరు , మిట్నాల గ్రామాల రైతు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు పాల్గొన్నారు.

డిసెంబర్‌లో నిర్వహించనున్న మూడు జిల్లాల భారీ దావత్-ఎ-తబ్లీగ్ ఇజ్తిమా ఏర్పాట్లపై మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ తో ముఖ్య సమావేశం

నంద్యాల సిటీ బ్యూరో నవంబర్ 17 (నంది పత్రిక) రానున్న డిసెంబర్ నెలలో 17 , 18 వ తేదీలలో నంద్యాలలో నిర్వహించనున్న కర్నూలు, కడప మరియు నంద్యాల మూడు జిల్లాల ఉమ్మడి భారీ దావత్-ఎ-తబ్లీగ్ ఇజ్తిమా ఏర్పాట్లకు సంబంధించి దావత్-ఎ-తబ్లీగ్ బాధ్యుల ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు జనాబ్ ఎన్ఎండి ఫరూక్ ని కలిసి వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా ఇజ్తిమా నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల గురించి ప్రతినిధి బృందం మంత్రి ఫరూక్ దృష్టికి తీసుకువచ్చింది. ముఖ్యంగా తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, రహదారులు మరియు ఇతర అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వం తరపున కల్పించాలని విజ్ఞప్తి చేసింది. ఈ భారీ దైవిక సమావేశానికి సుమారు రెండు లక్షల మంది పాల్గొనే అవకాశం ఉందని బాధ్యులు తెలియజేశారు. ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనే వారి సౌకర్యార్థం ప్రభుత్వం మరియు సంబంధిత శాఖలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కోరారు.ప్రతినిధి బృందం విజ్ఞప్తులను మంత్రి జనాబ్ ఎన్ఎండి ఫరూక్ సానుకూలంగా పరిశీలించి, ఇజ్తిమాకు అవసరమైన సదుపాయాలను వీలైనంత త్వరగా కల్పించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు దావత్-ఎ-తబ్లీగ్ తరపున ముఫ్తీ ముహమ్మద్ రఫీ సాహెబ్, జనాబ్ అబ్దుస్సలాం సాహెబ్, జనాబ్ ఫయాజ్ సాహెబ్, జనాబ్ హిదాయత్ ఖాన్ (ఆర్.కే.) తదితరులు ప్రతినిధులుగా పాల్గొన్నారు. వీరితో పాటు జమాత్‌కు చెందిన పలువురు ముఖ్య బాధ్యులు కూడా హాజరయ్యారు. చివరగా ఇజ్తిమా ఇమాముల సంఘం అధ్యక్షులు అంజద్ భాషభాష సిద్ధికి మాట్లాడుతూ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ఆత్మకూరు ఇస్తే మాకు మరియు కడప ఇస్తే మాకు అన్ని విధాలుగా ప్రభుత్వం నుంచి నిధులు తెచ్చి ఇస్తామని విజయవంతంగా చేశారని గుర్తు చేశారు దేశంలో శాంతి సామరస్యాలు నెలకొనాలని ప్రార్థనలతో సమావేశం ముగిసింది.

శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో స్పాట్ మరియు మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాలు ప్రారంభం



నంద్యాల,సిటీ బ్యూరో నవంబర్ 17 (నంది పత్రిక)202627 విద్యా సంవత్సరానికి సంబంధించి శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), నంద్యాలలో స్పాట్ అడ్మిషన్లు మరియు మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు కళాశాల చైర్మన్ బిలిడా. జి. రామకృష్ణ రెడ్డి బి తెలిపారు. ప్రభుత్వం నిర్వహించిన ఆన్‌లైన్ డిగ్రీ అడ్మిషన్ల మూడు దశల్లో సీట్లు పొందని అర్హులైన విద్యార్థుల నుంచి స్పాట్ మరియు మేనేజ్‌మెంట్ కోటా ప్రవేశాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.కళాశాలలో అందుబాటులో ఉన్న బి.ఎస్సీ. కంప్యూటర్ సైన్స్, బి ఎస్సీ. బోటనీ, బి.కామ్. కంప్యూటర్ అప్లికేషన్స్, బి.బి. ఐ మరియు బి.సి.ఏ కోర్సులలో ప్రవేశాలు కల్పించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా లిచైర్మన్ డా. జి. రామకృష్ణ రెడ్డి లి మాట్లాడుతూ, ఆసక్తి కలిగిన అర్హులైన విద్యార్థులు కళాశాలను నేరుగా సంప్రదించి ప్రవేశాలకు సంబంధించిన వివరాలు తెలుసుకొని దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అలాగే, స్పాట్ మరియు మేనేజ్‌మెంట్ కోటా ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థులకు ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్‌లు వర్తించవని స్పష్టం చేశారు. కాబట్టి విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి ప్రవేశాలు పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డా. జి. రామకృష్ణ రెడ్డి గారు, కళాశాల డైరెక్టర్ డాక్టర్ జి హేమంత్ రెడ్డి గారు , ప్రిన్సిపాల్ కె.బి.వి. సుబ్బయ్య గారు పాల్గొన్నారు. ప్రవేశాల వివరాల కోసం సంప్రదించండి: ప్రిన్సిపాల్,శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి),శ్రీనివాస నగర్, నంద్యాల.సెల్ నంబర్లు:99852 40952,77991 56956,87907 87273





Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #D.NO.: 1-639-1-7-11, NEAR NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPARI, ANANTHAPURAMU, ANDHRA PRADESH-515411, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:-APTEL/26/A6831. Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

బాల్య వివాహ రహిత భారత్ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

జిల్లా బాలల సంరక్షణ అధికారుల పిలుపు..



మహానంది, నవంబర్ 17 (నంది పత్రిక):- బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా తీవ్రమైన నేరమని జిల్లా బాలల సంరక్షణ అధికారులు సుదర్శన్ రెడ్డి, సునంద, ఓబులమ్మ హెచ్చరించారు. మంగళవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గర్భిణులు, బాలింతలు మరియు గ్రామ మహిళలకు బాల్య వివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక అనర్థాలను అధికారులు క్షుణ్ణంగా వివరించారు.చిన్న వయసులోనే వివాహం చేయడం వల్ల తల్లి, బిడ్డల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. సమాజంలోని దురాచారాలను రూపుమాపి, బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించి "బాల్య వివాహ రహిత భారత్" నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ అవగాహన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులు మరియు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో లాలా లజపతిరాయ్‌కు ఘన నివాళులు



ఖాజీపేట, (నంది పత్రిక) నవంబర్ 17 భారత స్వాతంత్ర్య సమరయోధుడు, పంజాబ్ కేసరిగా ప్రసిద్ధి చెందిన లాలా లజపతిరాయ్ 98వ వర్ధంతి సందర్భంగా మంగళవారం వైఎస్సార్ కడప జిల్లా ఖాజీపేట మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఖాజీపేట ఫ్రెండ్స్ సేవా సంఘం అధ్యక్షుడు, సూక్ష్మ నిర్మాణాల కళాకారుడు, కవి షేక్ హాజీ గౌస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షేక్ హాజీ గౌస్ మాట్లాడుతూ.. లాలా లజపతిరాయ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేశారని తెలిపారు. బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్‌లతో కలిసి జాతీయ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, ఈ ముగ్గురిని లాల్‌బాల్‌పాల్‌గా పిలుస్తారని పేర్కొన్నారు. స్వదేశీ ఉద్యమాన్ని ప్రోత్సహిస్తూ భారతీయుల్లో జాతీయ భావాలను పెంపొందించేందుకు కృషి చేశారని గుర్తుచేశారు.1928 అక్టోబర్ 30న లాహోర్‌లో సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసన ప్రదర్శనకు నాయకత్వం వహించిన లాలా లజపతిరాయ్, పోలీసుల లాఠీచార్జిలో తీవ్రంగా గాయపడి అదే ఏడాది నవంబర్ 17న కన్నుమూశారని వివరించారు. పంజాబ్ నేషనల్ బ్యాంక్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించడంతో పాటు సర్వెంట్స్ ఆఫ్ పీపుల్ సొసైటీని స్థాపించి విద్యాభివృద్ధి, సామాజిక సంస్కరణలకు విశేష కృషి చేశారని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రచయిత షేక్ ఇంతియాజుద్దీన్, ఈ. మొహమ్మద్ హుస్సేన్, ఓబుల్ రెడ్డి, నాగయ్య, అయ్యవారయ్య, బొమ్మలయ్య పాల్గొన్నారు.

మహానంది క్షేత్రంలో భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఏఎస్పీ సుస్మిత



మహానంది, నవంబర్ 17 (నంది పత్రిక): ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో కార్తీక మాసం ఉత్సవాలను పురస్కరించుకుని భక్తులకు కల్పిస్తున్న భద్రతా ఏర్పాట్లను ఏఎస్పీ సుస్మిత మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్తీక మాసంలో ఆలయానికి భక్తుల రద్దీ అధికంగా ఉండే నేపథ్యంలో ఆమె ఆలయ పరిసర ప్రాంతాలను, క్యూ లైన్లను, పార్కింగ్ ప్రదేశాలను నిశితంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆలయ అధికారులతో పాటు స్థానిక ఎస్సై శివాంజల్‌కు ఆమె పలు కీలక సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా రద్దీ ఎక్కువగా ఉండే కార్తీక సోమవారాలు మరియు కార్తీక పౌర్ణమి రోజుల్లో దూర ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ఠమైన బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.దర్శనార్థం వచ్చే భక్తులకు భద్రత పరంగా ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని స్పష్టం చేశారు. అనంతరం శ్రీ కామేశ్వరి సహిత మహానందీశ్వర స్వామివారిని దర్శించుకుని అభిషేకార్చన పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రంతో సత్కరించగా,వేదపండితులు వేదఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ మధు, ఆలయ పర్యవేక్షకులు నీలకంఠేశ్వర రాజు,తదితరులు పాల్గొన్నారు.



పూసల పుల్లయ్య అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించిన రవి పటేల్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, భూపాలపల్లి మండలం రూరల్ ఆజాంనగర్ గ్రామానికి చెందిన పూసల పుల్లయ్య ఈరోజు మరణించగా, వారి అంత్యక్రియల్లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ప్రజలకు కష్టాల్లోనైనా, సంతోషాల్లోనైనా 24 గంటలు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తానని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆజాంనగర్ గ్రామానికి చెందిన టీఆర్పీ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మామిడి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి రోడ్డ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహానంది మండలంలో నేటి నుంచి పంచాయతీ ఎన్నికల నామినేషన్లు

మండలంలో 13 పంచాయతీలు, 30,176 మంది ఓటర్లు...

4 కేంద్రాల్లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు...

వివరాలు వెల్లడించిన ఎంపీడీవో మహబూబ్ దౌలా...



మహానంది నవంబర్ 17 (నంది పత్రిక):- మహానంది మండల పరిధిలోని గ్రామ పంచాయతీల సర్పంచ్ మరియు వార్డు సభ్యుల ఎన్నికలకు సంబంధించి నేటి నుంచి నామినేషన్లను స్వీకరించనున్నట్లు ఎంపీడీవో మహబూబ్ దౌలా తెలిపారు. మండలంలో మొత్తం 13 గ్రామపంచాయతీలు ఉండగా, 30,176 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఆయన వెల్లడించారు.ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు మండలంలో నాలుగు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. తిమ్మాపురం, గాజులపల్లె, తమ్మడపల్లె, సీతారామపురం కేంద్రాల్లో అభ్యర్థులు తమ నామినేషన్లను దాఖలు చేయవచ్చు.

ఎన్నికల పూర్తి షెడ్యూల్ వివరాలు:

నామినేషన్ల స్వీకరణ: 18, 19, 20 తేదీల్లో

నామినేషన్ల పరిశీలన: 21వ తేదీన

అప్పీల్స్ స్వీకరణ: 22వ తేదీన

అప్పీల్స్‌పై తీర్మానం: 23వ తేదీన

నామినేషన్ల ఉపసంహరణ, తుది జాబితా విడుదల: 24వ తేదీన

పోలింగ్ తేదీ: 29వ తేది అన్నారు.

అభ్యర్థులు నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా నామినేషన్లు దాఖలు చేసి ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని అధికారులు కోరారు.

మహానందిలో రేపు ఎంపీపీ,వైస్ ఎంపీపీ ఎన్నిక



మహానంది నవంబర్ 17)నంది పత్రిక):-మహానంది మండలంలో ఈనెల 19న ఎంపీటీసీల ప్రమాణస్వీకారం ఉంటుందని పీవో ,+ఈఓ జిల్లా అధికారి లలితా బాయి, ఎంపీడీవో మహబూబ్ దౌలా పేర్కొన్నారు. తిమ్మాపురం గ్రామం లోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీటీసీ ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులతో ప్రమాణస్వీకారం ఉంటుందన్నారు.అనంతరంఎంపీపీ ,వైస్ ఎంపీపీ,మరియు కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక కూడా ఉంటుందని తెలిపారు.

విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి.

చట్టాలపై అవగాహనతోనే సమస్యలకు పరిష్కారం...న్యాయవాది తులసీశ్వరమ్మ



బనగానపల్లె, నవంబర్ 17 నందిపత్రిక బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఏ. వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మంగళవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అడ్వకేట్ మల్లె తులసీశ్వరమ్మ న్యాయవాదులు ఆజం హుస్సేన్ ముజాహిద్ హుస్సేన్ లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో అనేక సమస్యలు ఎదురవుతుంటాయని, వాటి పరిష్కార మార్గాలు న్యాయస్థానాల ద్వారా లభిస్తాయని తెలిపారు. ప్రతి పౌరుడు తన హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. విద్య ద్వారా చట్టాలకు సంబంధించిన అనేక విషయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని, విద్యార్థులు చిన్న వయస్సు నుంచే న్యాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు .ఈ సందర్భంగా ఆమె బనగానపల్లె అడ్వకేట్ బార్ జనరల్ సెక్రటరీగా, ప్యానెల్ అడ్వకేట్‌గా, నంద్యాల ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ అధ్యక్షురాలిగా తన బాధ్యతలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్ రెడ్డి, నాగరాజు, పుల్లయ్య, రామసుబ్బయ్య, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రూ.22.70 లక్షలతో కాలువ నిర్మాణ పనులకు భూమిపూజ.

ఇందిరానగర్ 20, 21 వార్డుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అడుగులు.



ఆదోని నంది పత్రిక ప్రతినిధి

ఆదోని పట్టణంలోని ఇందిరానగర్ 20, 21వ వార్డుల పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధికి మరో అడుగు పడింది. ఆదోని టీడీపీ ఇంచార్జి శ్రీ కే. మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు ఎరుకల కాలనీ నుంచి క్రిస్టియన్ స్మశానం వరకు రూ. 22.70 లక్షల వ్యయంతో రెండు అడుగుల వెడల్పుతో నిర్మించనున్న కాలువ పనులకు మంగళవారం భూమిపూజ నిర్వహించారు.21వ వార్డు కౌన్సిలర్ కొమ్ము రామలక్ష్మి, 20వ వార్డు కౌన్సిలర్ బన్నూరు మీనాక్షి చేతుల మీదుగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించి పనులను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆదోని టీడీపీ సీనియర్ నాయకులు భూపాల్ చౌదరి, యువ నాయకులు మారుతి నాయుడు హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొని పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాలువ నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వసతులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపడుతూ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఐ.సి. రామకృష్ణ (అడ్వకేట్), రాజేష్, వలి, కృష్ణ, శాంతమూర్తి, సూరి, యు. రంగస్వామి, బడే హనుమంతు, గౌస్, బాలరాజు, శరభ, అంజి, నాగరాజు, నరసప్ప, హరి, రామాంజి, వై. మారెన్న, కిట్ట, సోము, వై. ఈరన్న పాల్గొన్నారు.

బాల్య వివాహ రహిత భారత్ -100 రోజుల అవగాహన కార్యక్రమం.

బాల్య వివాహ నిర్మూలన అందరి బాధ్యత - ఐసిడిఎస్ సీడీపీఓ - శ్రీమతి శంషాద్ బేగం & సంరక్షణ అధికారి - కె.శ్రీనివాస్.



బేతంచెర్లనవంబర్17(నందిపత్రిక). బాల్యవివాహాల నిర్మూలనే లక్ష్యంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బాల్య వివాహ రహిత భారత్ -100 రోజుల అవగాహన కార్యక్రమంలో భాగంగా, 2026 అక్టోబర్ 21 నుండి డిసెంబర్ 21 వరకు నిర్వహిస్తున్న కార్య క్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లీలావతి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ ఆధ్వర్యంలో బాల్య వివాహ ముక్త భారత్ 100 రోజుల అవగాహన కార్యక్రమం లో భాగంగా మంగళ వారం రంగాపురం గ్రామం బేతంచర్ల మండలం లో నీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండలంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఐసీడిఎస్ సీడీపీఓశంషాద్ బేగం మాట్లాడుతూ విద్య ద్వారానే సమాజం లో గౌరవింప బడుతారని ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని,మంచి ఉన్నత స్థానానికి రావాలని కోరారు. బాల్య వివాహాల వల్ల,వచ్చే అనర్థాలను వివరించారు. అలాగే పౌష్టిక ఆహారం గురించి వివరించారు.తరువాత సంరక్షణ అధికారి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల హక్కులు 1. జీవించడం 2. రక్షణ 3. అభివృద్ధి 4. భాగస్వామ్య హక్కుల గురించి బాలికలకు వివరించి అలాగే ఎక్కడైనా బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన చూసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి , పోలీస్ హెల్ప్ లైన్100 కి, ఉమెన్ హెల్ప్ లైన్181 నంబర్లకు కాల్ చేసి చెప్పవచ్చు అన్నారు. చెప్పిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగు తుంది అని తెలిపారు. ప్రస్తుతం బాలికలు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను ఎలా ఎదుర్కోవాలి అని వివరించారు. అలాగే సోషల్ వర్కర్ నాగ జ్యోతి మాట్లా డుతూ బాలికలు ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా బాగా చదివి ఉన్నత స్థాయి ఉద్యోగులుగా కావాలని తెలిపారు.ఏదైనా సమస్య వస్తే , ఎవరి నుండైనా ఇబ్బంది కలిగితే, ధైర్యంగా ఎదుర్కొనే సామర్థ్యం బాలికలలో ఉండాలని, సమస్య వచ్చినపుడు దాచకుండా ధైర్యంగా తల్లి తండ్రులకు కానీ, ఉపాధ్యాయులకు కానీ చెప్పాలని ,బాలికలు అన్ని రంగాల్లో ముందు ఉండాలని , చదువు ద్వారానే సమాజంలో బాలికల గౌరవం పెరుగుతుందని, మంచి భవిష్యత్ కొరకు ఆయుధం విద్య మాత్రమే అని వివరించారు.ఐసిడిఎస్ సూపర్వైజర్ అరుణ మాట్లాడుతూ అపరిచితుల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని పొగడ్తలకు లొంగకూడదని తెలిపారు.పిల్లలకు పౌష్టిక ఆహారం తీసుకోవలసిన ప్రాముఖ్యత గురించి వివరించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ,మహిళా పోలీసులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యవసాయ సాంకేతికత పై రైతు శిక్షణ

శేత్ బచావో పై అవగాహన



అవుకు నవంబర్ 17నందిపత్రిక అవుకు మండల వ్యవసాయ కార్యాలయం లో ఆత్మ పథకం ఆధ్వర్యంలో మంగళవారం రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులు, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల యాజమాన్యం మరియు నూతన వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించేందుకు రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) నుండి వ్యవసాయ శాస్త్రవేత్తలు రమణయ్య, ఆదినారాయణ డి ఆర్ సి నుండి వెంకటేశ్వరరెడ్డి మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా రైతులకు వివిధ వ్యవసాయ అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శేత్ బచావో కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాలను రైతులకు వివరించారు. వ్యవసాయానికి ప్రధాన ఆధారమైన నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత అని తెలియజేశారు. అధిక రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగం వల్ల నేల ఆరోగ్యంపై కలిగే ప్రభావాలను వివరించి, భూసారాన్ని కాపాడేందుకు సమతుల్య ఎరువుల వినియోగం, సేంద్రియ ఎరువుల వాడకం, పచ్చిరొట్ట ఎరువుల సాగు, పంట మార్పిడి, పంట అవశేషాలను నేలలో కలపడం వంటి పద్ధతులను పాటించాలని సూచించారు.పంటల అవసరాన్ని బట్టి ఎరువులను సరైన సమయంలో, సరైన మోతాదులో వినియోగించాలని, నీటి వృథాను అరికట్టి అవసరానికి అనుగుణంగా నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు.జిల్లా వనరుల కేంద్రం నుండి విచ్చేసిన వెంకటేశ్వరరెడ్డి రైతులకు పంటలలో వచ్చే వివిధ రకాల చీడపీడలు, వాటి లక్షణాలు, నివారణ చర్యలు మరియు సమగ్ర సస్యరక్షణ పద్ధతుల గురించి వివరించారు. పంటలను నిరంతరం పరిశీలించడం, పురుగుల ఉధృతిని గుర్తించడం, జీవ నియంత్రణ పద్ధతులు, పసుపు మరియు నీలం రంగు జిగురు అట్టలు, లింగాకర్షక బుట్టల వినియోగం గురించి తెలియజేశారు.కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యానవన అధికారి ఆదినారాయణ మిరప లో వచ్చు తెగుళ్లు,చీడ పీడల గురించి వివరించడం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి. కలిమున్నిసా మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు అందించే సూచనలను పాటించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తమ పొలాల్లో అమలు చేయాలని కోరారు. నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్తులో కూడా స్థిరమైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా మాట్లాడుతూ రబీ లో వేసిన పంటలకు బీమా చేయించుకోవాలి అని తెలియజేశారు. ప్రతి ఎకరాకు శనగ కు 84 రూపాయలు,జొన్న కు 60 రూపాయలు, మినుము 48 రూపాయలు,ఉల్లి 90 రూపాయలు, వరి 126 రూపాయలు,వేరు శనగ 64 రూపాయలు బీమా చేయించుకోవాలి అని తెలియజేశారు.బీమా చేయించేందుకు డిసెంబర్ 15 చివరి తేదీ అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

ఘోర రోడ్డు ప్రమాదం

మోటార్ బైక్ ను ఢీ కొన్న టిప్పర్ వ్యక్తి దుర్మరణం



బనగానపల్లె నవంబర్ 17నందిపత్రిక యనకండ్ల సిమెంట్ ఫ్యాక్టరీ దగ్గర ఉన్న బ్రిడ్జి వద్ద మంగళవారం జరిగిన ఘోరమైన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఎనకండ్ల దాటిన తరువాత సిమెంట్ ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న బ్రిడ్జ్ వద్ద టిప్పర్ బైక్ ను ఢీకొట్టడంతో బైక్ నడుపుతున్న ముక్తార్ అనే (44 సంవత్సరాలు)వ్యక్తి దుర్మరణం



చెందారు. మృతుడు బనగానపల్లె పట్టణం లో నివసిస్తున్నట్లు సమాచారం. ప్రమాద సంఘటన పై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

దేవసాని ఆదిత్య రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఘనంగా



పోరుమామిళ్ల నవంబర్ 17 (నంది పత్రిక):వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేల్ నియోజకవర్గ యువ నాయకుడు, రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి దేవసాని ఆదిత్య రెడ్డి గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఈరోజు పోరుమామిళ్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ శ్రీ డి.సి. గోవిందరెడ్డి గారు, వారి కుటుంబ సభ్యులు పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి ఎంతో ఆప్యాయంగా, ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అందరి సమక్షంలో దేవసాని ఆదిత్య రెడ్డి గారి చేతుల మీదుగా కేక్ కట్ చేయించి, పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు ఆదిత్య రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, ప్రజల ఆదరాభిమానాలతో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఎంపీపీ, జడ్పీ అధ్యక్షుల పరోక్ష ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నాం

కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 17: నంది పత్రిక జిల్లాలో మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ), జిల్లా ప్రజా పరిషత్ (జడ్పీ) అధ్యక్ష, ఉపాధ్యక్షుల పరోక్ష ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. శ్రీధర్ చెరుకూరి తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం నిర్దీత తేదీల్లో ఎన్నికల ప్రక్రియను ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపట్టామన్నారు.నవంబర్ 19న ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలు, నవంబర్ 20న జడ్పీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే సభ్యులకు సమావేశ నోటీసులు జారీ చేశామన్నారు.

19న ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నికలు ఎంపీపీ ఎన్నికల్లో భాగంగా నవంబర్ 19న ఉదయం 10 గంటలలోపు నామినేషన్ల స్వీకరణ, మధ్యాహ్నం 12 గంటలలోపు పరిశీలన, మధ్యాహ్నం 1 గంటలోపు ఉపసంహరణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. మధ్యాహ్నం 1 గంటకు సభ్యుల ప్రమాణ స్వీకారం, కో-ఆప్టెడ్ సభ్యుడి ఎన్నిక, మధ్యాహ్నం 3 గంటలకు అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఎన్నిక పూర్తికాని పక్షంలో నవంబర్ 20న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు.

20న జడ్పీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలుఅదేవిధంగా నవంబర్ 20న జడ్పీ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 10 గంటలలోపు నామినేషన్ల స్వీకరణ, మధ్యాహ్నం 12 గంటలలోపు పరిశీలన, మధ్యాహ్నం 1 గంటలోపు ఉపసంహరణ ప్రక్రియ పూర్తి చేయాలని, మధ్యాహ్నం 1 గంటకు ఇద్దరు కో-ఆప్టెడ్ సభ్యుల ఎన్నిక, మధ్యాహ్నం 3 గంటలకు ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికలు నిర్వహించాలని తెలిపారు. ఎన్నిక పూర్తికాని పక్షంలో నవంబర్ 21న మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించాల్సి ఉంటుందన్నారు.ఎన్నికల సమయంలో కోరం నిబంధనలు, రాజకీయ పార్టీల విప్ నిబంధనలు తప్పనిసరిగా అమలయ్యేలా చర్యలు చేపట్టామన్నారు. సభ్యులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా పటిష్టమైన భద్రత కల్పించామని, ఎన్నికలు జరిగే ప్రాంగణాల్లో సీసీ కెమెరాలు, వీడియోగ్రఫీ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణకు విధులు కేటాయించిన అధికారులు తమ బాధ్యతలను సమన్వయంతో నిర్వర్తించాలని, అవసరమైన సిబ్బంది, సామగ్రి, భద్రతా ఏర్పాట్లను ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు.



ఆళ్లగడ్డ మండలం గ్రామపంచాయతీలకు 100 నామినేషన్లు



ఆళ్లగడ్డ ప్రతినిధి నవంబర్ 17, నంది పత్రిక ఆళ్లగడ్డ మండల పరిధిలోని 17 గ్రామ పంచాయితీలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల పదవులకు మంగళవారం నామినేషన్ల సమయం ముగిసే నాటికి సర్పంచ్ లకు 100, వార్డు సభ్యులకు 387 నామినేషన్లు ధాఖలయ్యాయని ఆళ్లగడ్డ మండల ఎన్నికల అధికారి నూర్జహాన్ తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్న నామినేషన్ల స్వీకారణలో భాగంగా మొదటి రోజు సర్పంచ్ లకు 21, వార్డు సభ్యులకు 54 నామినేషన్లు, రెండవరోజు సర్పంచ్ లకు 46, వార్డు సభ్యులకు 164 నామినేషన్లు, మూడవ రోజు సర్పంచ్ లకు 33, వార్డు సభ్యులకు 169 నామినేషన్లు ధాఖలయ్యాయి. మండలం లోని 17 గ్రామ పంచియితీలకు నామినేషన్ల స్వీకారణ ముగిసిందన్నారు. బుధవారం మండలంలోని అహోబిలం, ఆర్ కృష్ణాపురం, కోట కందుకూరు, ఎస్ లింగం దిన్నె, ఓబులంపల్లి, బత్తలూరు ఆరు క్లస్టర్ లలో స్క్రూట్నీ జరుగుతుందని నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి పలు సూచనలు చేసినట్లు ఆమె తెలిపారు.

స్మార్ట్ కిచెన్లను వంద శాతం నిర్వహణలోకి తీసుకురావాలి

జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి ఆదేశం

పెండింగ్ పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి



కడప, బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన, సురక్షితమైన భోజనాన్ని సమయానికి అందించేందుకు ఏర్పాటు చేసిన స్మార్ట్ కిచెన్లలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో సంబంధిత శాఖల అధికారులతో స్మార్ట్ కిచెన్ల పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 39 స్మార్ట్ కిచెన్లలో 72 అంశాలకు సంబంధించి 79 శాతం పురోగతి నమోదైందని, మిగిలిన పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కూరగాయల సరఫరా, బయో గ్యాస్ తయారీ, మౌలిక సదుపాయాల కల్పనలో పెండింగ్ పనులను ప్రాధాన్యతగా పూర్తి చేయాలని సూచించారు.31 కిచెన్లలో స్థానిక రైతులతో సేంద్రియ విధానంలో పండించిన కూరగాయల సరఫరా ఒప్పందాలు, 26 కిచెన్లలో కూరగాయల తోటల ఏర్పాటు పెండింగ్‌లో ఉన్నందున వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. బయో డైజెస్టర్లను పూర్తిస్థాయిలో పనిచేసేలా చేసి, బయో గ్యాస్, ద్రవ ఎరువు తయారీని ప్రారంభించాలని, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు.విద్యార్థుల హాజరు, భోజనం అందిన వివరాలు, అభిప్రాయాలు, బిల్లులను ప్రతిరోజూ ఆన్‌లైన్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు. కిచెన్లలో సరుకుల నిల్వల వివరాలు సక్రమంగా నిర్వహించాలని, వంట సిబ్బందికి హాండ్ గ్లౌసులు, కాప్స్ అందించడంతో పాటు ఎలుకలు రాకుండా రక్షణ ఏర్పాట్లు, ఇతర పెండింగ్ సదుపాయాలను పూర్తి చేయాలన్నారు. ఏడు కిచెన్లలో విద్యుత్ గ్రిడ్ అనుసంధానం, రెండు కిచెన్లలో నెట్ మీటర్ల ఏర్పాటు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.కిచెన్ల వారీగా పురోగతిని పరిశీలిస్తూ.. విద్యార్థులకు సురక్షితమైన, నాణ్యమైన భోజనాన్ని సమయానికి అందించడమే స్మార్ట్ కిచెన్ల లక్ష్యమని, ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.మిడ్ డే మీల్ నిర్వహణపై ప్రతివారం స్వయం సహాయక సంఘ సభ్యులు, పేరెంట్స్ కమిటీ సభ్యులతో సోషల్ ఆడిట్ నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. కిచెన్ మేనేజర్లకు మరోసారి.. పునశ్చరణ శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో హాజరతయ్య, స్మార్ట్ కిచెన్స్ నోడల్ అధికారి జోయల్ విజయ్ కుమార్, డిఎవో శంశుద్దీన్, ఎస్ఎస్ఏ ఏపిసి అనురాధ, డిఆర్డీఏ పీడి రాజ్యలక్ష్మి, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్.ఈ. శ్రీనివాసులు, పీఆర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈలు మద్దన్న, ఏదుకొండలు, శ్రీకాంత్, సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత పంచాయతీ ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి

13 మండలాల్లో 203 గ్రామ పంచాయతీలకు

1,984 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు

54 క్లస్టర్లు, నామినేషన్ కేంద్రాల ద్వారా ఎన్నికల నిర్వహణ

నవంబర్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ..

29న పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు

రెండో విడతలో ఓటు హక్కును వినియోగించుకోనున్న 3,42,983 మంది ఓటర్లు

కడప బ్యూరో చీఫ్, నవంబర్ 17 నంది పత్రిక జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. తాజాగా రాష్ట్ర ఎన్నికల సంఘం రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో వైఎస్సార్ కడప జిల్లాలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లు, సన్నద్ధత వివరాలను జిల్లా కలెక్టర్ వెల్లడించారు. రెండో విడతలో జిల్లాలోని 13 మండలాల్లో 203 గ్రామ పంచాయతీలకు సర్పంచి, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని తెలిపారు. ఇందుకోసం 1,984 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. మొత్తం 3,42,983 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా 54 క్లస్టర్లు, నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నవంబర్ 18 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై, 29వ తేదీన పోలింగ్, అదే రోజు ఓట్ల లెక్కింపు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బంది నియామకం, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సామగ్రి పంపిణీ, బ్యాలెట్ పెట్టెల భద్రత, ఇతర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వివరించారు.

13 మండలాల్లో రెండో విడత ఎన్నికలు

రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం జిల్లాలోని సి.కె.దిన్నె, పెండ్లిమర్రి, వల్లూరు, చెన్నూరు, కమలాపురం, చక్రాయపేట, లింగాల, పులివెందుల, సింహాద్రిపురం, తొండూరు, వి.ఎన్.పల్లి, వేంపల్లి, వేముల మండలాల్లో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ 13 మండలాల్లో మొత్తం 203 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయని, ఇందుకోసం 1,984 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నట్లు వివరించారు. రెండో విడతలో 3,42,983 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు.

మండలాల వారీగా ఎన్నికల వివరాలు సి.కె.దిన్నె మండలంలో 3 క్లస్టర్ల పరిధిలో 12 గ్రామ పంచాయతీలు, పెండ్లిమర్రి మండలంలో 5 క్లస్టర్ల పరిధిలో 19 గ్రామ పంచాయతీలు, వల్లూరు మండలంలో 4 క్లస్టర్ల పరిధిలో 13 గ్రామ పంచాయతీలు, చెన్నూరు మండలంలో 3 క్లస్టర్ల పరిధిలో 10 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. కమలాపురం మండలంలో 5 క్లస్టర్ల పరిధిలో 18 గ్రామ పంచాయతీలు, చక్రాయపేట మండలంలో 4 క్లస్టర్ల పరిధిలో 16 గ్రామ పంచాయతీలు, లింగాల మండలంలో 5 క్లస్టర్ల పరిధిలో 19 గ్రామ పంచాయతీలు, పులివెందుల మండలంలో 2 క్లస్టర్ల పరిధిలో 6 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. సింహాద్రిపురం మండలంలో 5 క్లస్టర్ల పరిధిలో 20 గ్రామ పంచాయతీలు, తొండూరు మండలంలో 3 క్లస్టర్ల పరిధిలో 15 గ్రామ పంచాయతీలు, వి.ఎన్.పల్లి మండలంలో 6 క్లస్టర్ల పరిధిలో 22 గ్రామ పంచాయతీలు, వేంపల్లి మండలంలో 5 క్లస్టర్ల పరిధిలో 17 గ్రామ పంచాయతీలు, వేముల మండలంలో 4 క్లస్టర్ల పరిధిలో 16 గ్రామ పంచాయతీలు ఉన్నట్లు కలెక్టర్ వివరించారు. మొత్తంగా 13 మండలాల్లో 54 క్లస్టర్ల ద్వారా 203 గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

18 నుంచి నామినేషన్ల స్వీకరణ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 18వ తేదీ నుంచి 20వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నవంబర్ 21న నామినేషన్ల పరిశీలన చేపడతారు. తిరస్కరించిన నామినేషన్లపై నవంబర్ 22వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి వద్ద అప్పీలు చేసుకోవచ్చన్నారు. నవంబర్ 23న అప్పీళ్లను పరిష్కరిస్తారని... నవంబర్ 24వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారన్నారు.

29న పోలింగ్.. అదే రోజు ఫలితాలు నవంబర్ 29వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ నిర్వహిస్తారని, మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారన్నారు. అదే రోజు ఉప సర్పంచి ఎన్నిక కూడా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

1,984 బ్యాలెట్ పెట్టెల కేటాయింపు రెండో విడతలోని 203 గ్రామ పంచాయతీలకు మొత్తం 1,984 బ్యాలెట్ పెట్టెలను కేటాయించినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో 331 బ్యాలెట్ పెట్టెలు ఇప్పటికే ఎంపిడిఓ కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయని వివరించారు.మిగిలిన అవసరాలకు అనుగుణంగా 207 పెద్ద పరిమాణం, 784 మధ్యస్థ పరిమాణం, 662 చిన్న పరిమాణం కలిగిన బ్యాలెట్ పెట్టెలను కేటాయించినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు అవసరమైన బ్యాలెట్ పెట్టెలు, ఇతర ఎన్నికల సామగ్రిని సకాలంలో చేరవేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, పోలింగ్ అనంతరం బ్యాలెట్ పెట్టెల స్వీకరణ, భద్రపరిచే ప్రక్రియలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించినట్లు తెలిపారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు చర్యలు ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు, మార్గదర్శకాలను అధికారులు, సిబ్బంది తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నియమావళి అమలుపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని, అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా చూడాలని, రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి సూచించినట్లు తెలిపారు.



పంచాయతీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులదే విజయం

సర్పంచ్ ఎన్నికల్లో ఘనవిజయం ఖాయం

కూటమి నాయకులతో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష సమావేశం



బనగానపల్లె, నవంబర్ 17నందిపత్రిక జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు ఘనవిజయం సాధించడం ఖాయమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం ఉందని, ప్రజల ఆశీస్సులతో గ్రామస్థాయిలోనూ విజయపరంపర కొనసాగుతుందని పేర్కొన్నారు.మంగళవారం బనగానపల్లె పట్టణ శివారులోని కాపులపల్లె ఫాంహౌస్‌లో అవుకు మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల వారీగా రాజకీయ పరిస్థితులు, ఎన్నికల సన్నద్ధత, అభ్యర్థుల ఎంపిక, కూటమి పార్టీల మధ్య సమన్వయం తదితర అంశాలపై చర్చించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పాలన సాగిస్తోందన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల్లో ఉన్న సానుకూలత రానున్న పంచాయతీ ఎన్నికల్లోనూ ప్రతిబింబిస్తుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామస్థాయిలో కూటమి పార్టీల నాయకులు సమన్వయంతో పనిచేయాలని, వ్యక్తిగత విభేదాలకు తావివ్వకుండా ఉమ్మడి లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.అవుకు మండలంలోని ప్రతి గ్రామంలో ఎన్డీఏ కూటమి బలాన్ని మరింత పెంచుతూ, కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థుల విజయానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అవుకు మండల టీడీపీ అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో ఎన్నికల సవ్వడి.. జన హృదయాల్లో నిలిచిన నాయకుడు. నాయక్ ముజఫర్ హుస్సేన్.

శిరివెళ్ల నవంబర్ 17:(నంది పత్రిక) సిరివెళ్ల మండల కేంద్రంలోని సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా వైసీపీ తరపున నామినేషన్ వేసిన అభ్యర్థి ముజఫర్ నాయక్ కు జనం గుండెల్లో అనూహ్య స్పందన లభిస్తుందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. నామినేషన్ వెయ్యడానికి వెళ్తున్నప్పుడు వందలాది మంది కార్యకర్తలు, గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చారని వచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. జనహృదయాలను గెలుచుకున్న నాయకుడు ముజాఫర్ నాయక్ అంటూ ఆయనంటే శిరివెళ్ల ఖాదరబాదరా కొట్టాలపల్లె వెంకటేశ్వరపురం గ్రామాలలో అందరికీ చిన్న, పెద్దా, తేడా లేకుండా అందరినీ పలకరించే మంచి మనస్తత్వం ఉన్నటువంటి నాయకుడు ముజఫర్ నాయక్ అని అన్నారు., ఎవరికి కష్టం వచ్చినా ముందుండే గుణం. డబ్బు కోసం కాదు, పదవి కోసం కాదు, కేవలం గ్రామ అభివృద్ధి కోసమే ముజఫర్ నాయక్ సిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో నిలబడ్డారని తెలిపారు.గ్రామం బాగుండాలి, ప్రతి ఇంట్లో ప్రతి గడపలో సంతోషం ఉండాలి, ప్రతి పేదోడి కళ్లలో ఆనందం చూడాలనే ఆశయం ముజఫర్ గారిదన్నారు. సిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీలోని ప్రజలంతా ఓట్ల రూపంలో ఆశీర్వదించి అధిక మెజారిటీతో విజయం అందించి అభివృద్ధి సంక్షేమం మౌలిక వసతుల కల్పనకు నాంది పలకాలని వైసిపి నాయకులు పిలుపునిచ్చారు.

యర్రగుంట్లలో కాంగ్రెస్ పార్టీ తరపున కట్టమీద్ద రిహాన్ బేగం నామినేషన్



సిరివెళ్ల నవంబర్ 17:(నంది పత్రిక) సిరివెళ్ల మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ తరపున రిహాన్ బేగం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమం చాలా సింపుల్ గా జరిగింది. కొద్దిమంది కుటుంబ సభ్యులు, సన్నిహితులు, కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో ఆమె నామినేషన్ పత్రాలను అధికారులకు అందజేశారు.రిహాన్ బేగం మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం ప్రజల కోసం పోటీ చేస్తున్నాను. ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తాను. మహిళలకు, పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తాను అని రిహాన్ బేగం తెలిపారు. యర్రగుంట్ల సర్పంచ్ ఎన్నికలో కాంగ్రెస్ తరపున పోటీలో నిలిచిన రిహాన్ బేగం గారి నామినేషన్ తో ఎన్నికల సందడి మొదలైంది.

ఆదిత్య రెడ్డి నేతృత్వంలో షేక్ అర్షియా నామినేషన్‌కు భారీ ర్యాలీ

పోరుమామిళ్లలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సందడి.. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు

పోరుమామిళ్ల, నవంబర్ 17 (నంది పత్రిక): పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా షేక్ అర్షియా నామినేషన్ దాఖలు కార్యక్రమం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సందడి మధ్య సాగింది. ఎన్నికల రథసారథి దేవసాని ఆదిత్య రెడ్డి నేతృత్వంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు.పోరుమామిళ్లలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో దేవసాని ఆదిత్య రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి ముందుండి కార్యక్రమాన్ని నడిపించారు. నియోజకవర్గ ఇన్‌చార్జి ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి, మాజీ పంచాయతీరాజ్ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి, నియోజకవర్గ బూత్ కన్వీనర్ల సమన్వయకర్త కల్లూరి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు సీఎం భాష, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు ఈశ్వరమ్మ, రాష్ట్ర వైద్య విభాగం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు రాజీవ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ రాళ్లపల్లి నరసింహులు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.వీరితో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, మహిళలు, అభిమానులు ర్యాలీలో పాల్గొని షేక్ అర్షియా నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు. పార్టీ కార్యాలయం నుంచి నామినేషన్ కేంద్రం వరకు సాగిన ర్యాలీతో పోరుమామిళ్లలో రాజకీయ సందడి నెలకొంది. దేవసాని ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పాల్గొనడం ఈ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది.



అంటువ్యాధుల నియంత్రణకు జిల్లా స్థాయి లో జిల్లా జాయింట్ అవుట్‌బ్రేక్ రెస్పాన్స్ టీమ్ ఏర్పాటు.



వ్యాధుల వ్యాప్తిని ప్రాథమిక దశలోనే గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టడమే లక్ష్యం.

వివిధ శాఖల సమన్వయంతో ప్రజారోగ్య పరిరక్షణకు సమగ్ర కార్యాచరణ.

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక

జిల్లాలో అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలు ప్రబలకుండా ముందస్తు అప్రమత్తతతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా జాయింట్ అవుట్‌బ్రేక్ రెస్పాన్స్ టీమ్ కు సంబంధించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఈ బృందం కీలక పాత్ర పోషించాలని సూచించారు.జిల్లా జాయింట్ అవుట్‌బ్రేక్ రెస్పాన్స్ బృందంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఆహార భద్రత శాఖ, డిఐపిఆర్ ఓ, మున్సిపల్ శాఖ, పశుసంవర్ధక శాఖతో పాటు ఇతర సంబంధిత శాఖల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అంటువ్యాధుల వ్యాప్తిని సమర్థవంతంగా అరికట్టడంతో పాటు, వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో తక్షణ నివారణ, నియంత్రణ చర్యలు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజారోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో ఎక్కడైనా అంటువ్యాధుల వ్యాప్తి లేదా వ్యాధులు ప్రబలే పరిస్థితులు ఏర్పడినప్పుడు సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో తక్షణమే స్పందించేలా ఈ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి, వాటి వ్యాప్తికి గల కారణాలను విశ్లేషించి, ప్రజలకు ఎలాంటి ఆరోగ్యపరమైన ఇబ్బందులు తలెత్తకుండా సమగ్ర నివారణ చర్యలు చేపట్టడం ఈ బృందం ప్రధాన ఉద్దేశమన్నారు.వ్యాధి ప్రబలిన ప్రాంతాల్లో తక్షణ క్షేత్రస్థాయి పరిశీలనజిల్లాలో ఎక్కడైనా కామన్ సోర్స్ అవుట్‌బ్రేక్స్ , వెక్టర్ బోర్న్ డిసీజెస్, ఇతర అంటువ్యాధులు ప్రబలినట్లు సమాచారం అందిన వెంటనే ఈ బృందం సంబంధిత ప్రాంతాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలిస్తుందన్నారు.వ్యాధి వ్యాప్తికి దారితీసిన ప్రధాన కారణాలను గుర్తించడంతో పాటు, వ్యాధి తీవ్రత, ప్రభావిత ప్రాంతాలు, ప్రజల ఆరోగ్య పరిస్థితులను అంచనా వేస్తుందని, వ్యాధి మరింత విస్తరించకుండా సంబంధిత శాఖల సహకారంతో అవసరమైన నివారణ, నియంత్రణ చర్యలను చేపడుతుందన్నారు.

వివిధ శాఖల సమన్వయంతో ప్రత్యేక బృందం.

ప్రతి శాఖకు సంబంధించిన బాధ్యతలను సమన్వయంతో నిర్వహిస్తూ, వ్యాధుల నివారణకు అవసరమైన చర్యలను వేగవంతంగా అమలు చేయాలన్నారు. వైద్యపరమైన అంశాలతో పాటు తాగునీటి నాణ్యత, ఆహార భద్రత, పారిశుధ్యం, దోమల నియంత్రణ వంటి కీలక అంశాలపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.



జిల్లా జాయింట్ అవుట్‌బ్రేక్ రెస్పాన్స్ టీమ్ చేపట్టనున్న ప్రధాన విధులువ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి వ్యాధి వ్యాప్తికి గల కారణాలు, పరిస్థితులను సమగ్రంగా గుర్తిస్తుందన్నారు. వ్యాధి నిర్ధారణకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం, సంబంధిత నమూనాలను సేకరించి వైద్య పరీక్షలకు పంపించడం జరుగుతుందన్నారు.



సంబంధిత ప్రాంతాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి, నీటి నమూనాలను పరీక్షించడం ద్వారా కలుషిత నీటి వల్ల వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అవసరమైన ప్రాంతాల్లో ఆహార పదార్థాల నమూనాలను సేకరించి, వాటి నాణ్యత, భద్రతా ప్రమాణాలను పరిశీలించడం. వ్యాధులు ప్రబలిన ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత, చెత్త తొలగింపు, మురుగునీటి పారుదల వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించడం. దోమల వ్యాప్తికి అనుకూలమైన పరిస్థితులను గుర్తించి, లార్వా నివారణ, దోమల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడం చేయాలన్నారు. అంటువ్యాధుల నివారణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సురక్షిత తాగునీటి వినియోగం, ఆహార పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అవసరమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, ఆరోగ్య సేవలు అందుబాటులో ఉండేలా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకోవడం. అంటువ్యాధులు ప్రబలిన తరువాత నియంత్రణ చర్యలు చేపట్టడం కంటే, వ్యాధి వ్యాప్తికి దారితీసే పరిస్థితులను ముందుగానే గుర్తించి నివారణ చర్యలు చేపట్టడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ బృందం నేపథ్యంలో వ్యాధుల ప్రాథమిక లక్షణాలు, వ్యాప్తి పరిస్థితులు, సంబంధిత ప్రాంతాల్లోని ప్రజారోగ్య సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అవసరమైన చర్యలు చేపడుతుందన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు ఇతర ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేయడం ద్వారా వ్యాధి నియంత్రణ చర్యల్లో వేగం, సమర్థత పెరుగుతాయన్నారు. తద్వారా వ్యాధుల వ్యాప్తిని పరిమితం చేయడంతో పాటు, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రవి బాబు, జిల్లా సర్వేలెన్స్ అధికారి డా. రవి కుమార్, జిల్లా ఎపిడెమియాలజిస్ట్ గాతల సుభాష్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ డా. శ్రీధర్మ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బేతంచెర్ల మండల పరిషత్తు కార్యాలయంలో ఏంపిటిసి ల ప్రమాణ స్వీకార కార్యక్రమం.



బేతంచెర్లనవంబర్17(నందిపత్రిక). బేతంచెర్ల మండల పరిషత్తు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, 1994 లోని సెక్షన్ 149, ఉప-సెక్షన్ (1) లోని క్లాజు (ఎ) లో పేర్కొన్న నిబంధన ప్రకారం నియమిత మండల ప్రజా పరిషత్తు సభ్యుల ప్రత్యేక సమావేశం, తేది 19.11.2026 న సమయం 01:00 గంటలకు బేతంచెర్ల మండల ప్రజా పరిషత్తు సమావేశ భవనములో నిర్వహించబడునని,మండల ప్రజా పరిషత్తు సభ్యుడు (కో ఆప్షన్) నామినేషన్లకు సంబంధించిన క్రింది వివరాలు తగు సమాచారార్థం తెలియజేయడమైనదని మండల ప్రజా పరిషత్తు సభ్యుడు (కో- ఆప్షన్), అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుని నియమాలు, 2006కు జత చేయబడిన ఫారం-××× లో కో-అప్టెడ్ పదవికి నామినేషన్ పత్రాలను, అర్హత లేదా అయిన ప్రతిపాదకుడు తేది 19.11.2026 న ఉదయం 10:00 గంటలకు ముందుగా మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ప్రవేశపెట్టిన అధికారికి సమర్పించవలెనని .నామినేషన్ పత్రాల పరిశీలనను ప్రిసైడింగ్ అధికారి తేది 19.11.2026 న మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో, సమయం 10:00 నుండి 12:00 గంటల మధ్య నిర్వహించును. చెల్లబాటు అయ్యే నామినేషన్లు కలిగిన అభ్యర్థుల జాబితా తేది 19.11.2026 న సమయం 12:00 గంటలకు మండల ప్రజా పరిషత్తు కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రకటించబడునని ఎన్నిక నుండి పోటీ చేయక ఉండాలనుకొనేటటువంటి అభ్యర్థి తన ఉపసంహరణ నోటీసును అభ్యర్థి లేదా అతని ప్రతిపాదకుడు తేది 19.11.2026 న 01:00 గంటలకు ముందుగా మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ప్రవేశపెట్టిన అధికారికి సమర్పించవచ్చునని,ప్రిసైడింగ్ అధికారి ఆదేశాల మేరకు సూచించిన ఎన్నికైన ఎంపీటీసీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించబడును. తదుపరి కో-అప్టెడ్ సభ్యుని ఎన్నిక నిర్వహించబడునని.పైన పేర్కొన్న కో-ఆప్టెడ్ సభ్యుని ఎన్నిక పూర్తయిన వెంటనే అదే రోజున, వారి భాగస్వామ్యంతో మండల ప్రజా పరిషత్తు అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుని ఎన్నిక నిర్వహణకు మరొక సమావేశం మండల ప్రజా పరిషత్తు సమావేశ భవనములో నిర్వహించబడునని . ఆ సమావేశ సమయాన్ని కార్యాలయ నోటీసు బోర్డుపై ప్రకటించబడును. ఏ కారణం చేతనైనా ఆ రోజున ఎన్నిక నిర్వహించబడనిచో, తదుపరి రోజున ఎన్నిక నిర్వహించబడునని మండల పరిషత్తు అభివృద్ధి అధికారి,ప్రకటనలో తెలిపారు.

పోరుమామిళ్లలో షేక్ సునీహకు మద్దతుగా నల్లేరు విశ్వనాథ రెడ్డి ఇంటింటి ప్రచారం



పోరుమామిళ్ల, నవంబర్ 17 (నంది పత్రిక):బద్వేలు నియోజక వర్గంలోని పోరుమామిళ్ల మేజర్ గ్రామ పంచాయతీ వైఎస్సార్‌సీపీ సర్పంచ్ అభ్యర్థి షేక్ సునీహకు మద్దతుగా వైఎస్సార్‌సీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా 12, 13, 14వ వార్డుల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. సర్పంచ్ అభ్యర్థి షేక్ సునీహకు మద్దతు తెలిపి, ఆమెను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ ప్రచార కార్యక్రమంలో పోరుమామిళ్ల వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

తుఫాన్ల కారణంగా నష్టపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

కోత కోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించాలి

రైతులకు భరోసా కల్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

మొగల్తూరు బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక ఆర్నబ్, మురసు తుఫాన్లతో పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అన్నారు.మంగళవారం మొగల్తూరు గ్రామంలో సమీపంలోని పంట పొలాలను ఆమె పరిశీలించారు. జాతీయ రహదారి పక్కన రైతు మసులు చేసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా తుఫాన్ల కారణంగా పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి, వారు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వివరించారు. రైతులు కోత కోసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా త్వరితగతిన విక్రయించాలని సూచించారు. వర్షాల కారణంగా ధాన్యం రంగు మారినా, తేమ శాతం అధికంగా ఉన్నప్పటికీ రైతులు ఆందోళన చెందవద్దని, అటువంటి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.రాబోయే రెండు రోజుల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే కోత కోసిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా సురక్షిత ప్రాంతాల్లో నిల్వ చేసుకోవాలని, వీలైనంత త్వరగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు వర్షాల కారణంగా మరింత నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారులు రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.



పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రికనరసాపురం మండలం చినమైనవారిలంక, వేములదీవి గ్రామాలలో పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నామినేషన్ల స్వీకరణ చేపట్టాలని, అభ్యర్థులకు అవసరమైన సమాచారాన్ని అందిస్తూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు మరియు నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం తుపాను, భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా జాయింట్ కలెక్టర్ వేముమాదేవి గ్రామంలోని తుపాను పునరావాస కేంద్రాన్ని పరిశీలించి, అక్కడ కల్పించిన మౌలిక సదుపాయాలను తనిఖీ చేశారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను అన్ని విధాలుగా సిద్ధంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వరదలతో శిథిలావస్థకు చేరిన నల్లి క్లిక్ ప్రాంతాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్ కల్పిస్తూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వెంట ఆర్డిఓ దాసిరాజు ఉన్నారు.



రెండో విడత పంచాయతీ ఎన్నికలకు నవంబరు 18 నుంచి నామినేషన్ల స్వీకరణ

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక పశ్చిమగోదావరి జిల్లాలో రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి నవంబరు 18వ తేదీ నుంచి గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం కానున్నట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తాడేపల్లిగూడెం రెవెన్యూ డివిజన్ పరిధిలోని అత్తిలి, ఇరగవరం, పెంటపాడు, తాడేపల్లిగూడెం, తణుకు మండలాలతో పాటు గణపవరం మండలంలో ఈ నెల 29వ తేదీన రెండో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు తెలిపారు.ఈ విడతలో మొత్తం 121 గ్రామ పంచాయతీలకు, 1,288 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి 1,372 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. సంబంధిత ప్రాంతాల ప్రజలు ఎన్నికల్లో ఉత్సాహంగా పాల్గొని, తమ ఓటు హక్కును ఎలాంటి ప్రలోభాలకు, భయాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు



రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ప్రతిభ

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

భీమవరం బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక నెల్లూరు పట్టణంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఈ నెల 14 మరియు 15 తేదీల్లో నిర్వహించిన 46వ రాష్ట్ర మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2026 పోటీలలో పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన యాతం నాగబాబు అద్భుత ప్రతిభ కనబరిచారు. పశ్చిమ గోదావరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా ఉప మలేరియా అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఆయన, వివిధ పరుగు పందెం విభాగాల్లో పాల్గొని మొత్తం 4 పతకాలను కైవసం చేసుకున్నారు. 200 మీటర్ల పరుగు పందెం ప్రథమ స్థానం బంగారు పతకం, 400 మీటర్ల పరుగు పందెం ప్రథమ స్థానం బంగారు పతకం, 800 మీటర్ల పరుగు పందెం ప్రథమ స్థానం బంగారు పతకం, 4×100 మీటర్ల రిలే పరుగు పందెం తృతీయ స్థానం కాంస్య పతకం కైవసం చేసుకున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో 3 బంగారు, 1 కాంస్య పతకంతో సత్తా చాటిన యాతం నాగబాబు, 2027 సంవత్సరం జనవరి 1 నుండి 3 వరకు గుజరాత్ రాష్ట్రంలోని హిమాయత్ నగర్ వద్ద జరగనున్న 46వ జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మంగళవారం భీమవరంలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం. రవి బాబు మరియు కార్యాలయ సిబ్బంది యాతం నాగబాబును ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి పోటీలలో కూడా ఆయన మరిన్ని పతకాలు సాధించి జిల్లాకు, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.



ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు పూర్తి.



రుద్రవరం ప్రతినిధి నవంబర్ 17 (నంది పత్రిక): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 19న జరగనున్న ఎంపీటీసీల ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి ఏడిఏ మనోరంజన్ ప్రతాప్, ఎంపీడీవో భాగ్యలక్ష్మి తెలిపారు. 19వ తేదీన ఎంపీటీసీల ప్రమాణ స్వీకారం చేయించాలని ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఇందులో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలో నూతనంగా ఎంపికైన ఎంపీటీసీలను 19వ తేదీ ప్రమాణ స్వీకారం చేయించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఎంపిటిసిల ప్రమాణ స్వీకారం అనంతరం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కోఆప్షన్ మెంబర్ల పదవులకు నామినేషన్లు అందజేసిన అనంతరం ఆ పదవుల ఎంపిక ఉంటుందని తెలిపారు

పోరుమామిళ్లలో నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీవో ఏ. చంద్రమోహన్



పోరుమామిళ్ల, నవంబర్ 17 (నంది పత్రిక):వైఎస్ఆర్ కడప జిల్లా, బద్వేల్ నియోజకవర్గంలోని పోరుమామిళ్ల గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా బద్వేల్ రెవెన్యూ డివిజన్ అధికారి ఏ. చంద్రమోహన్ నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈరోజు నామినేషన్లకు చివరి రోజు కావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పోరుమామిళ్ల మండలంలోని నామినేషన్ కేంద్రాన్ని సందర్శించిన ఆర్డీవో భద్రతా ఏర్పాట్లు, నామినేషన్ ప్రక్రియను పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా అధికారులు చర్యలు చేపట్టారు.

పోరుమామిళ్ల సర్పంచ్ అభ్యర్థిగా జడపోలు రంగమ్మ నామినేషన్

పోరుమామిళ్ల, నవంబర్ 17 (నంది పత్రిక) పోరుమామిళ్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జడపోలు రంగమ్మ నామినేషన్ కార్యక్రమంలో బద్వేలు టీడీపీ ఇన్‌చార్జి శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి గారితో కలిసి బద్వేలు ఏఎంసీ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, మున్సిపల్ చైర్‌పర్సన్ సోమసుల దివ్య తేజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యనమల సుధాకర్, చెరుకూరి రవి, సీతా వెంకటసుబ్బయ్య, జడ్పీటీసీ హబీబున్నీసా, ఎంపీటీసీ నారోజు ఎస్వారమ్మ తదితరులు పాల్గొని జడపోలు రంగమ్మ నామినేషన్ కార్యక్రమానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నామినేషన్ కార్యక్రమం స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో నిర్వహించబడింది.



కార్మికులు,పేదలు,చిరు వృత్తులపై ఆధారపడినవారి జీవనప్రమాణాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది::

తెదేపా జాతీయ ఉపాధ్యక్షులు వై. వి.బి.రాజేంద్రప్రసాద్ .



ఉయ్యూరు బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక ఉయ్యూరు టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బి. రాజేంద్రప్రసాద్‌ని వారి స్వగృహంలో కలిసి తమ సమస్యలను వివరించారు. టాక్సీ స్టాండ్ ఏర్పాటు, కార్ల పార్కింగ్‌కు స్థలం, రాత్రిపూట డ్రైవర్లకు భద్రత కల్పించడం వంటి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద టాక్సీ డ్రైవర్లకు పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని రాజేంద్రప్రసాద్ ని కోరారు.వారి సమస్యలను సావధానంగా విన్న రాజేంద్ర ప్రసాద్ ప్రతి సమస్యపై వారితో చర్చించారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, టాక్సీ డ్రైవర్లకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా టాక్సీ స్టాండ్, పార్కింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు రాత్రి వేళల్లో డ్రైవర్ల భద్రతకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను రాజేంద్రప్రసాద్ కోరారు.పేద టాక్సీ డ్రైవర్లకు పింఛన్లు అందించాలన్న వారి విజ్ఞప్తిని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు.టాక్సీ యజమానులు, డ్రైవర్ల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని ఆయన తెలిపారు. కార్మికులు, పేదలు, చిరు వృత్తులపై ఆధారపడిన వారికి అండగా నిలిచి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తమ సమస్యలను ఓపికగా విని, వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చొరవ చూపిన టిడిపి జాతీయ ఉపాధ్యక్షులు వై.వి.బి. రాజేంద్రప్రసాద్ గారికి టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టాక్సీ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్.టి.ఆర్. పోలీసుల ఫ్లాగ్ మార్చ్

ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడమే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ





విజయవాడ బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక ఎన్.టి.ఆర్. పోలీస్ కమీషనరేట్ పరిధిలో జరగబోవు పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రజల్లో భద్రతా భావం కల్పించడమే లక్ష్యంగా మరియు స్థానిక ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా మరియు సజావుగా నిర్వహించేందుకు పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్. గారి ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలను ముమ్మరం చేసింది.ఈ క్రమంలో ఈ రోజు జగ్గయ్య పేట సర్కిల్, వత్సవాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని తల్లూరు మరియు కంబంపాడు గ్రామాలలో రూరల్ డి.సి.పి. బి.లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో ఎ.సి.పి. చలసాని శ్రీనివాస రావు , జగ్గయ్య పేట ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు వత్సవాయి సబ్ ఇన్స్పెక్టర్ ఉమా మహేశ్వర రావు , అబ్రహాం మరియు వారి సిబ్బందితో కలిసి ఏరియాలలో తిరుగుతూ డ్రోన్ లను వినియోగిస్తూ ప్రజలందరూ, ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించినారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.... ఓటర్లు ఎలాంటి భయం, ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పాటిస్తూ, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణకు పోలీసు యంత్రాంగానికి పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలకు రక్షణ, ఓటర్లకు సౌకర్యం, ఎన్నికలకు ప్రశాంత వాతావరణం కల్పించడమే ఎన్.టి.ఆర్. పోలీస్ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.






నవంబర్ 17ఎంపీపీ, జెడ్పీ పరోక్ష ఎన్నికలకు పకడ్బంది ఏర్పాట్లు చేపట్టాలి.

ఎన్నికల నిర్వహణలో నిబంధనల ఉల్లంఘనకు, చిన్నపాటి పొరపాట్లకు కూడా తావివ్వొద్దు.

నవంబర్ 19న ఎంపీపీలు, నవంబర్ 20న జెడ్పీ చైర్‌పర్సన్ ఎన్నికలు

వీడియా కాన్ఫెరెన్సు ద్వారా రిటర్నింగు అధికారులకు ఆదేశాలు.

జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల



విజయవాడ బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక జిల్లాలో నవంబర్ 19, 20 తేదీల్లో నిర్వహించనున్న మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ), జిల్లా ప్రజా పరిషత్ (జెడ్పీ) అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కోఆప్టెడ్ సభ్యుల పరోక్ష ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల అధికారులను ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మంగళవారం నిర్వహించిన వెబెక్స్ వీడియో కాన్ఫెరెన్సు ద్వారా ఎన్నికల సన్నద్ధత, విధివిధానాలు, ఏర్పాట్లపై కలెక్టర్ సమగ్రంగా సమీక్షించారు. ప్రిసైడింగ్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవోలు, జడ్పీ అధికారులకు ఎన్నికల నిర్వహణలో పాటించాల్సిన నిబంధనలు, విధులపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 19వ తేదీన మండల ప్రజా పరిషత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికలు, నవంబర్ 20వ తేదీన జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో అర్హులైన సభ్యులు చేతులెత్తే విధానం ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకుంటారని వివరించారు.ఎన్నికల సమావేశాల నిర్వహణకు ఎన్నికైన సభ్యులలో సగం మంది హాజరుతో కోరం ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. నిర్ణీత సమయానికి కోరం లేని పక్షంలో ఒక గంట వరకు వేచి చూడాలని, అప్పటికీ కోరం సమకూరకపోతే ఎన్నికను మరుసటి రోజుకు వాయిదా వేయాలని సూచించారు. మరుసటి రోజు కూడా ఎన్నిక నిర్వహణ సాధ్యం కాని పరిస్థితుల్లో తదుపరి ఎన్నికల తేదీని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయిస్తుందని తెలిపారు. ఎన్నికల సమావేశాలకు సంబంధిత సభ్యులు, నిబంధనల ప్రకారం అర్హులైన ఎక్స్ అఫీషియో సభ్యులు మినహా ఇతర వ్యక్తులను అనుమతించరాదని స్పష్టం చేశారు. సంబంధిత మండలానికి చెందిన ఎంపీ, ఎమ్మెల్యే, ఆ మండలంలో ఓటు హక్కు కలిగిన ఎమ్మెల్సీలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరుకావచ్చని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని, అధికారులకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు, లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.

కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికకు అర్హతలు ఎన్నికల ప్రక్రియలో ముందుగా కోఆప్టెడ్ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. మతపరమైన మైనారిటీలైన ముస్లిం, క్రైస్తవ, బౌద్ధ, సిక్కు మతాలకు చెందినవారు, అలాగే తెలుగు భాష మినహా ఇతర భాషలను మాతృభాషగా కలిగిన వారు భాషాపరమైన మైనారిటీలుగా అర్హులవుతారని వివరించారు. కోఆప్టెడ్ సభ్యులుగా పోటీ చేయదలచిన వారు తమ మైనారిటీ అర్హతను ధ్రువీకరించే పత్రాన్ని ఎంపీ, ఎమ్మెల్యే లేదా గెజిటెడ్ అధికారి నుంచి పొంది సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు.

ఎన్నికల షెడ్యూల్నవంబర్ 19వ తేదీన నిర్వహించే ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు, కోఆప్టెడ్ సభ్యుల ఎన్నికలకు సంబంధించి ఉదయం 10 గంటలలోపు నామినేషన్లు లేదా ఫారం ూా, దీ లు స్వీకరిస్తారు. మధ్యాహ్నం 12 గంటలలోపు నామినేషన్ల పరిశీలన పూర్తి చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటలోపు నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగుస్తుంది. అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు కోఆప్టెడ్ సభ్యుల ఎన్నిక, మధ్యాహ్నం 3 గంటలకు ఎంపీపీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎన్నిక నిర్వహిస్తారు.అదేవిధంగా నవంబర్ 20వ తేదీన నిర్వహించే జెడ్పీ కోఆప్టెడ్ సభ్యులు, చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నికలకు కూడా ఇదే విధమైన సమయపాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. ఉదయం 10 గంటలలోపు నామినేషన్ల స్వీకరణ, మధ్యాహ్నం 12 గంటలలోపు పరిశీలన, ఒంటి గంటలోపు ఉపసంహరణ ప్రక్రియ పూర్తి చేస్తారు. మధ్యాహ్నం ఒంటి గంటకు కోఆప్టెడ్ సభ్యుల ఎన్నిక, మధ్యాహ్నం 3 గంటలకు జెడ్పీ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక నిర్వహిస్తారు.

కోరం, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి ఎన్నికల సమావేశాలకు అవసరమైన కోరం గెలుపొందిన సభ్యులలో సగం మంది హాజరుతో ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. నిర్ణీత సమయానికి కోరం లేని పక్షంలో ఒక గంట వరకు వేచి చూడాలని, అప్పటికీ కోరం సమకూరకపోతే ఎన్నికను మరుసటి రోజుకు వాయిదా వేయాలని సూచించారు. మరుసటి రోజు కూడా ఎన్నిక నిర్వహించడం సాధ్యం కాని పరిస్థితుల్లో తదుపరి ఎన్నికల తేదీని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్ణయిస్తుందని తెలిపారు. ఎన్నికల సమావేశాలకు సంబంధిత సభ్యులు, నిబంధనల ప్రకారం అర్హులైన ఎక్స్ అఫీషియో సభ్యులు మినహా ఇతర వ్యక్తులను అనుమతించరాదని స్పష్టం చేశారు. సంబంధిత మండలానికి చెందిన ఎంపీ, ఎమ్మెల్యే, మండలం లో ఓటు హక్కు ఉన్న ఎమ్మెల్సీలు ఎక్స్ అఫీషియో సభ్యులుగా హాజరుకావచ్చని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రతి అంశాన్ని నిబంధనల ప్రకారం చేపట్టాలని, విధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి పొరపాట్లకు, లోటుపాట్లకు తావులేకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు

వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలి!

- ప్రభుత్వ భూమిని గుర్తించి అర్హులైన పాత్రికేయులకు మంజూరు చేయాలని తహసీల్దార్‌కు వినతి,

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ మంగళవారం శాయంపేట తహసీల్దార్‌కు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న పాత్రికేయులు ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ ఆర్థిక ఇబ్బందుల్లో జీవనం సాగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలామంది జర్నలిస్టులకు నేటికీ సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలో నివసిస్తూ కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొన్నారు. వేతనాలు, స్థిరమైన ఆదాయ వనరులు లేక కుటుంబాలను పోషించుకోవడమే కష్టంగా మారిందని తెలిపారు. సమాజం కోసం నిరంతరం పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం గుర్తించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిని గుర్తించి, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌ను కోరారు.

చిత్తడి నేలల గుర్తింపు, సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

జిల్లాలో గుర్తించిన చిత్తడి నేలలకు సంబంధించిన చెరువుల సర్వే, హద్దుల నిర్ధారణ ప్రక్రియను వేగవంతం చేసి నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ బోర్ఢడే హేమంత్ సహదేవరావు, జిల్లా అటవీ అధికారి వికాస్ మీనాతో కలిసి చిత్తడి నేలల సర్వే ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వం గుర్తించిన చెరువులకు సంబంధించిన సర్వే పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా చెరువుల పరిధిని గుర్తించి, హద్దులను నిర్ధారించి సరిహద్దు గుర్తులు ఏర్పాటు చేయాలని సూచించారు. చెరువుల పూర్తిస్థాయి నీటిమట్టం ఎఫ్ఆర్ఎల్, గరిష్ఠ వరద నీటిమట్టాన్ని పరిగణనలోకి తీసుకొని హద్దులను నిర్ధారించాలని తెలిపారు.రెవెన్యూ, అటవీ, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో సంయుక్త సర్వే నిర్వహించాలని, అవసరమైన చోట వ్యవసాయ, సంబంధిత శాఖల సహకారం తీసుకోవాలని ఆదేశించారు.

తుఫాన్ల కారణంగా నష్టపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

కోత కోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు కేంద్రాలకు తరలించాలి

రైతులకు భరోసా కల్పించిన జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ



ఆర్నట్, మురసు తుఫాన్లతో పంట నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఆర్. కల్పశ్రీ అన్నారు.మంగళవారం మొగల్తూరు గ్రామంలో సమీపంలోని పంట పొలాలను ఆమె పరిశీలించారు. జాతీయ రహదారి పక్కన రైతు మసులు చేసిన ధాన్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా తుఫాన్ల కారణంగా పంట నష్టపోయిన రైతులతో మాట్లాడి, వారు పండించిన ధాన్యం కొనుగోలు ప్రక్రియపై వివరించారు.రైతులు కోత కోసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా త్వరితగతిన విక్రయించాలని సూచించారు. వర్షాల కారణంగా ధాన్యం రంగు మారినా, తేమ శాతం అధికంగా ఉన్నప్పటికీ రైతులు ఆందోళన చెందవద్దని, అటువంటి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.రాబోయే రెండు రోజుల్లో అధిక వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే కోత కోసిన ధాన్యాన్ని వర్షానికి తడవకుండా సురక్షిత ప్రాంతాల్లో నిల్వ చేసుకోవాలని, వీలైనంత త్వరగా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు వర్షాల కారణంగా మరింత నష్టపోకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని, ధాన్యం కొనుగోలుకు సంబంధించి అధికారులు రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.



చరిత్ర సృష్టించిన ఎస్.యానాం గ్రామ పంచాయతీ.. 75 ఏళ్ల చరిత్రలో తొలిసారి సర్పంచ్‌గా అయితాబత్తుల రాజశేఖర్ ఏకగ్రీవం



అమలాపురం బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రికఉప్పలగుప్తం మండలం ఎస్.యానాం గ్రామ పంచాయతీ చరిత్రలో సరికొత్త అధ్యాయం మొదలైంది. గ్రామం ఏర్పడిన గత 75 ఏళ్ల చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సర్పంచ్ స్థానం ఏకగ్రీవమయింది. ఎస్.యానాం గ్రామ సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనఅయితాబత్తుల రాజశేఖర్ ను అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు ప్రత్యేకంగా అభినందించారురి.ఈ చారిత్రక విజయంపై ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు హర్షం వ్యక్తం చేస్తూ.. పార్టీలకంటే గ్రామాభివృద్ధే ధ్యేయంగా ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్న ఎస్.యానాం సొంత ఊరు గ్రామస్తులందరికీ శిరస్సు వంచి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో ఐక్యతకు, శాంతియుత వాతావరణానికి ఈ ఏకగ్రీవ ఎన్నిక నిదర్శనమని కొనియాడారు. ఈ అభినందన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీ మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మరియు జనసేన పార్టీ నాయకులు మండేల బాబీ, దంగేటి చిట్టిబాబు, పలచోళ్ళ బుజ్జి, ఉలిశెట్టి దొరబాబు, పలచోళ్ళ పద్మనాభం, పెట్టా అప్పారావు తదితరులు పాల్గొని నూతన సర్పంచ్ అయితాబత్తుల రాజశేఖర్ కు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులందరి సమష్టి కృషితోనే ఈ ఘనత సాధ్యమైందని నాయకులు అభిప్రాయపడ్డారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

- రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని అధికారులకు సూచన,

వర్ధన్నపేట నియోజకవర్గం కడిపికొండలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ... రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే మద్దతు ధరకు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన గన్నీ సంచులు, తూకం యంత్రాలు, ఇతర సదుపాయాలను అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ రైతులకు అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో కాజీపేట దర్గా పాక్స్ చైర్మన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, 44వ డివిజన్ అధ్యక్షులు జక్కుల సదానందం, 45వ డివిజన్ అధ్యక్షులు కర్ర హరీష్ రెడ్డి, 46వ డివిజన్ అధ్యక్షులు వస్కుల శ్రీనివాస్, 64వ డివిజన్ అధ్యక్షులు దువ్వ శ్రీకాంత్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications #2-189, journalist colony, lakshmi narasimha swamy temple back side, Pulivendula Town, Y.S.R Kadapa District, Andhra Pradesh -PinCode:-516390, GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No:- APTEL/26/A6827 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com

రూ.39 కోట్ల వ్యయంతో బల్లెం వారి వీధి అభివృద్ధి





గుంటతిప్ప డ్రైయిన్ సమస్యను పరిష్కరిస్తాం

ఐలా ప్రతినిధులు, అధికారులు,

కార్పోరేటర్లతో కలిసి ఆటోనగర్‌లో

పర్యటించిన ఎమ్మెల్యే గద్దె రామమోహన్

విజయవాడ బ్యూరో చీఫ్ నవంబర్ 17 నందిపత్రిక

తూర్పు నియోజకవర్గ పరిధిలోని బల్లెం వారి వీధిని రూ.39 కోట్ల అంచనా వ్యయంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. గుంటతిప్ప డ్రైయిన్‌ను కూడా అమృత పథకంలో భాగంగా మంజూరయ్యే నిధులతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. మంగళవారం ఉదయం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్ జవహర్ ఆటోనగర్ ప్రాంతంలో తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఐలా ప్రతినిధులు, కార్పోరేటర్లతో కలిసి పర్యటించారు. ఆటోనగర్ డ్రైయిన్లతో పాటుగా ఎస్‌టీపీ ప్లాంట్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి అక్కడ డ్రైయిను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి సమస్యలను ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ బందరురోడ్డు, ఏలూరు రోడ్లను కలిపే బల్లెం వారి వీధిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మున్సిపల్ శాఖా మంత్రి నారాయణతో చర్చించి రూ.39 కోట్ల వ్యయాన్ని మంజూరు చేయించుకన్నట్లు తెలియజేశారు. నగరంలోని అన్ని రహదారులను నిర్మాణం చేశామని, కానీ ఈ రోడ్డు నిర్మాణ పనులకు కొన్ని రకాల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వాటిన్నింటిని త్వరలోనే పరిష్కరించుకుని త్వరలోనే ఈ రహదారి నిర్మాణ పనులను ప్రారంభిస్తామని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పురపాలకశాఖ మంత్రి నారాయణతో పాటుగా ఐలా వారి సహకారంతో ఈ రోడ్డు నిర్మాణ పనులను త్వరలోనే చేపడతామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. ఈ రోడ్డులోని ఎస్‌టీపీలో నుంచి వచ్చే నీటిని బుడమేరు డ్రైయిన్‌లో కలపడానికి గుంటతిప్ప డ్రైయిన్‌ను అభివృద్ధి చేసేందుకు రూ.30 కోట్లు కేటాయించామని, కేంద్ర ప్రభుత్వం నుంచి అమృత2లో భాగంగా మంజూరయ్యే నిధులను ఈ డ్రైయిన్ నిర్మాణానికి కేటాయిస్తామన్నారు. ఈ డ్రైయిన్ నిర్మాణం వల్ల ఆటోనగర్ పరిసర ప్రాంతాల్లో వర్షం నీటితో కూడా ఇబ్బంది ఉండదని చెప్పారు. వైఎస్సార్‌సీపీ హయాంలో నగర అభివృద్ధికి ప్రత్యేకంగా డీపీఆర్‌ను సిద్ధం చేయడానికి కూడా అప్పుడు కార్పోరేషన్‌లో అధికారంలో ఉన్న వైఎస్సార్‌సీపీ కార్పోరేటర్లు అడ్డుకున్నారని, ఇప్పుడు స్థానిక సంస్థల్లో కూడా కూటమి ప్రభుత్వం ఏర్పడంతో ప్రత్యేకంగా డీపీఆర్‌ను సిద్ధం చేసి విజయవాడ నగరాన్ని అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ చెప్పారు. స్థానిక సంస్థల్లో కూడా కూటమి విజయంతో మూడో ఇంజన్ కూడా కూటమి ప్రభుత్వానికి జత అయ్యిందని ఇక విజయవాడ నగర అభివృద్ధి వేగవంతం అవుతుందన్నారు. ఐలా ఛైర్మన్ అన్నే శివనాగేశ్వరరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ఆటోనగర్‌లోని డ్రైయిన్‌ను పరిశీలించారని, ఇక్కడి సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్ళామన్నారు. తాము తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నారని అందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

ఐలా వైస్‌ఛైర్మన్ సుంకర దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ప్రధాన డ్రైయిన్‌ను స్వయంగా పరిశీలించి అధికారులతో మాట్లాడి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారని చెప్పారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ఇక్కడి డ్రైయిన్ నిర్మాణ పనులను సగంలోనే వదిలివేశారని, దీని వల్ల చాలా ఇబ్బందులు పడ్డామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఈ సమస్యను తెలియజేసిన వెంటనే ఎమ్మెల్యే గద్దె రామమోహన్ స్పందించి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. బందరు రోడ్డుపై ట్రాఫిక్ జామ్ అయిన సమయంలో ఇటుగా వెళితే సమయం చాలా ఆదా అవుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ కోనేరు రాజేష్, ముమ్మనేని ప్రసాద్, ఐలా ప్రతినిధులు అబ్దుల్ కలామ్, గంధం వెంకటేశ్వరరావు, ఎన్. మార్కండేశ్వరరావు, వెంకట హరి ప్రసాద్, తవిటి రాజు, గద్దె రమేష్, జాస్తి రమేష్, జోనల్ మేనేజర్ కె.బాబ్జి, కార్పోరేషన్ పబ్లిక్ హెల్త్ డీఈ కృష్ణబాబు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టీఆర్ జిల్లాలో ఎరువుల పంపిణీకి నూతన విధానం ఎఫ్ ఎఫ్ ఎస్ ప్రారంభం

ఇబ్రహీంపట్నంలో క్షేత్రస్థాయిలో అమలును పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ డాక్టర్ మనజీర్ జీలానీ సమూన్

రైతులకు పారదర్శకంగా, సులభంగా ఎరువుల పంపిణీ చేయడమే ఎఫ్ ఎఫ్ ఎస్ విధానం లక్ష్యం



విజయవాడ: బ్యూరో చీఫ్ నవంబర్ 17, నంది పత్రిక ఎన్‌టీఆర్ జిల్లాలో ఎరువుల పంపిణీకి నూతనంగా ప్రవేశపెట్టిన ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ ఎఫ్ ఎఫ్ ఎస్ విధానం మంగళవారం నుంచి ప్రారంభమైంది. ఈ విధానం అమలు తీరును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ మరియు సంచాలకులు డాక్టర్ మనజీర్ జీలానీ సమూన్ ఇబ్రహీంపట్నంలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఏపీఎంఎస్ యాప్ స్థానంలో ఎఫ్ ఎఫ్ ఎస్ విధానాన్ని ప్రవేశపెట్టినట్లు కమిషనర్ తెలిపారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, సమర్థత పెంపొందించి రైతులకు సులభంగా ఎరువులు అందించడమే ఈ విధానం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎఫ్ ఎఫ్ ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. బుకింగ్‌కు ముందు ఏపీఎఫ్‌ఆర్ లో రైతు నమోదు తప్పనిసరి. పంట, భూమి విస్తీర్ణం వివరాలు నమోదు చేసిన అనంతరం అవసరమైన ఎరువుల సిఫార్సు పరిమాణాలు యాప్‌లో కనిపిస్తాయి. రైతులు 20 కిలోమీటర్ల పరిధిలోని ఎరువుల దుకాణాన్ని ఎంపిక చేసుకోవచ్చు. బుకింగ్ పూర్తయిన తర్వాత ప్రత్యేక క్యూఆర్ కోడ్ జారీ అవుతుంది. దాని ద్వారా 48 గంటల్లోపు ఎరువులు కొనుగోలు చేయాలి. డీలర్లు వ్రాూా యంత్రం ద్వారా క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి ఎరువులను పంపిణీ చేస్తారు.

ఎరువుల విక్రయ కేంద్రాల్లో కమిషనర్ తనిఖీఇబ్రహీంపట్నంలోని పిఏసిఎస్ ఎరువుల విక్రయ కేంద్రం, శ్రీ లాస్య ఏజెన్సీస్‌ను కమిషనర్ సందర్శించి ఎఫ్ఎఫ్ఎస్ విధానం ద్వారా జరుగుతున్న బుకింగ్, విక్రయ ప్రక్రియను పరిశీలించారు. హెల్ప్‌డెస్క్‌ల ద్వారా రైతులకు అందిస్తున్న సహాయాన్ని, క్యూఆర్ కోడ్ ద్వారా వ్రాూా యంత్రంలో జరుగుతున్న విక్రయాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలివ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, ఎరువుల డీలర్లు నూతన యాప్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కమిషనర్ సూచించారు. రైతులకు బుకింగ్ ప్రక్రియలో అవసరమైన సహకారం అందించాలని, ప్రారంభ దశలో ఎదురయ్యే సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి ఎరువుల పంపిణీ సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైలవరం ఏడీఏ ఎం.శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయం ఏడీఏ, వ్యవసాయ అధికారి (టెక్నికల్), ఇతర అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలోని పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలకు, గ్రామ పంచాయతీ

ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

ఉనవంబర్ 26న ఎంటిఎంసీ,

పొన్నూరు మున్సిపాలిటీల్లో పోలింగ్

30న ఓట్ల లెక్కింపు

ఉగ్రామ పంచాయతీ ఎన్నికల్లో రెండో దశ నవంబర్ 29న, మూడో దశ డిసెంబర్ 2న పోలింగ్

ఉఓటర్లందరూ తమ విలువైన ఓటు హక్కును వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ

గుంటూరు, బ్యూరో చీఫ్ నవంబర్ 17: నంది పత్రిక

గుంటూరు జిల్లాలో ఇప్పటికే గుంటూరు, తెనాలి పట్టణ స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సహకరించిన ఓటర్లు, ప్రజలు, గుంటూరు జిల్లా ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళగిరి-తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంటిఎంసీ), పొన్నూరు మున్సిపాలిటీలకు నవంబర్ 26వ తేదీన ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తోందని తెలిపారు. ఎంటిఎంసీ, పొన్నూరు మున్సిపాలిటీల ఎన్నికలు మరియు పంచాయతీ ఎన్నికల వివరాలను తెలియజేసేందుకు కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా కలెక్టర్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఎంటిఎంసీలో 62 వార్డులు, పొన్నూరు మున్సిపాలిటీలో 40 వార్డులు కలిపి మొత్తం 102 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎంటిఎంసీలో 261, పొన్నూరులో 84 కలిపి మొత్తం 345 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ రెండు పట్టణ స్థానిక సంస్థల్లో కలిపి మొత్తం 2,97,913 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని తెలిపారు. ఎంటిఎంసీలో 2,37,713 మంది, పొన్నూరులో 60,200 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. పోలింగ్ నిర్వహణకు ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు, ఇతర పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్లతో కలిపి సుమారు 2,201 మంది సిబ్బందికి విధులు కేటాయించామని తెలిపారు. వారికి నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం శిక్షణ నిర్వహిస్తున్నామని, నవంబర్ 25వ తేదీన సంబంధిత పోలింగ్ కేంద్రాల్లో రిపోర్ట్ చేసి 26వ తేదీన పోలింగ్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.



నామినేషన్ల వివరాలు

ఎంటిఎంసీలో మేయర్ పదవికి 21 నామినేషన్లు, పొన్నూరు మున్సిపాలిటీలో ఛైర్‌పర్సన్ పదవికి 10 నామినేషన్లు దాఖలయ్యాయని కలెక్టర్ తెలిపారు. వార్డు సభ్యుల పదవులకు ఎంటిఎంసీలో 569, పొన్నూరులో 200 నామినేషన్లు దాఖలైనట్లు వివరించారు.నవంబర్ 26వ తేదీన పోలింగ్ నిర్వహించిన అనంతరం నవంబర్ 30వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎంటిఎంసీ ఎన్నికల కౌంటింగ్ కోసం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో స్ట్రాంగ్ రూములు ఏర్పాటు చేశామని, పొన్నూరు మున్సిపాలిటీకి సంబంధించి జీబీసీ రోడ్డులోని సెయింటెన్స్ స్కూల్‌లో రిసెప్షన్ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సామగ్రిని సిద్ధం చేశామని పేర్కొన్నారు.

పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎంటిఎంసీ, పొన్నూరు ప్రాంతాల్లో నవంబర్ 21, 22 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఎన్నికల విధులకు సంబంధించిన పోస్టింగ్ ఆర్డర్‌ను తీసుకొని ఫెసిలిటేషన్ కేంద్రానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

గ్రామ పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు

జిల్లాలో రెండు, మూడో దశల్లో మొత్తం 208 గ్రామ పంచాయతీలు, 2,208 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రెండు దశల్లో కలిపి మొత్తం 5,88,453 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని వెల్లడించారు. రెండో దశలో నవంబర్ 29వ తేదీన చేబ్రోలు, పొన్నూరు, తెనాలి, పెదకాకాని మండలాల్లోని 87 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దశలో 1,008 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. మూడో దశలో డిసెంబర్ 2వ తేదీన గుంటూరు రూరల్, పెదనందిపాడు, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, మేడికొండూరు, వట్టిచెరుకూరు, కాకుమాను, దుగ్గిరాల మండలాల్లోని 121 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ దశలో 1,309 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సన్నద్ధమవుతోందని పేర్కొన్నారు.

ఓటర్లు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

జిల్లాలో పట్టణ స్థానిక సంస్థలు, గ్రామ పంచాయతీ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ప్రజలు, ఓటర్లు సహకరించాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఎంటిఎంసీ, పొన్నూరు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లందరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకొని ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ సి.ఎం. సాయికాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ పాత్రికేయ సమావేశం లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్ ఎస్ కె. ఖాజావలి పాల్గొన్నారు.

జిల్లాలో ఖరీఫ్ 2026-27 ధాన్యం కొనుగోళ్లకు 155 రైతు సేవా కేంద్రాలు ఏర్పాటు

లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం

జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ



విజయవాడ బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక జిల్లాలో ఖరీఫ్ 2026-27 సీజన్‌కు సంబంధించి మొత్తం 49,389 హెక్టార్ల విస్తీర్ణంలో వరి సాగు జరిగిందని.. తద్వారా సుమారు 3,21,030 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా ఉండగా, సుమారు 1,00,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 155 రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు అక్టోబర్ 31 నుంచి ప్రారంభమయ్యాయి.ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలకు తావులేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ధాన్యం కొనుగోలు షెడ్యూల్‌ను వాట్సాప్ ద్వారా ముందుగానే తెలియజేసి, కొనుగోలు విధానంపై అవగాహన కల్పించాలని సూచించారు.అలాగే, ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాలను తగినంతగా అందుబాటులో ఉంచాలన్నారు. ఆక్వాన్ తుపాను హెచ్చరికల నేపథ్యంలో ముందు జాగ్రత్తగా వర్షాల నుండి ధాన్యాన్ని రక్షించేందుకు అవసరమైన ప్రాంతాల్లో తగిన టార్పాలిన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎం ఎస్ పీ) లభించేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

డివిజన్ల వారీగా ూాఖల వివరాలు:లి

- తిరువూరు డివిజన్ 64
- విజయవాడ డివిజన్ 44
- నందిగామ డివిజన్ 47
- మొత్తం 155 ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా, పారదర్శకంగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే జిల్లా పౌర సరఫరాల మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ లి7702003571లి ను సంప్రదించాలని

అత్యాధునిక సి.సి.కెమెరాల సాయంతో మతిస్థిమితం సరిగాలేని మహిళను గుర్తించి వారి కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించిన ఎన్.టి.ఆర్.జిల్లా పోలీసులు



విజయవాడ బ్యూరో చీఫ్ నవంబర్ 17 నంది పత్రిక

ఉయ్యూరు గ్రామానికి చెందిన ఫిర్యాది సూర్యాపేట పోలీస్ స్టేషన్ కు వచ్చి తన తల్లికి మతిస్థిమితం సరిగా లేనందున చికిత్స నిమిత్తం విజయవాడ సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రవేట్ ఆసుపత్రి నందు చికిత్స చేయిస్తున్నట్లు ఈ క్రమంలో ది.16. తేదిన సాయంత్ర సమయంలో ఆసుపత్రి నుండి ఎవ్వరికి చెప్పకుండా బయటకు వెళ్ళిపోయినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై సూర్యారావు పేట ఇన్స్పెక్టర్ చవాన్ , మరియు కమాండ్ కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ ఎం.వి.దుర్గారావు వారి వారి సిబ్బంది అయిన ఎస్.ఐ. గౌతమ్ ఏ.ఎస్.ఐ. రంగారావు , హెడ్ కానిస్టేబుల్ శ్రీ శ్రీనివాస్ , కానిస్టేబుల్ డా నియేల్ హెచ్.జి.సాధిక్, కమాండ్ కంట్రోల్ మహిళా పి.సి. వెంకట లక్ష్మి లతో కలిసి పలు బృందాలుగా ఏర్పడి సూర్యారావు పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక సి.సి.కెమెరాల ద్వారా సదరు మతిస్థిమితం సరిగాలేని మహిళ ఎక్కిన అటో నెంబరు ఆధారంగా ఆమెను గుర్తించి సురక్షితంగా ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగింది. ప్రజల శ్రేయస్సు - భద్రతే ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ వారి లక్ష్యం అని ఈ సందర్భంగా శీఘ్రంగా (వెంటనే) స్పందించి అత్యాధునిక సాంకేతికత ఆధారంగా చేసుకుని మతిస్థిమితం సరిగాలేని మహిళ క్షేమంగా ఆమె కుటుంబ సభ్యులకు అప్పగించడంలో కీలకంగా వ్యవహరించిన పోలీస్ కంట్రోల్ రూం ఇన్స్పెక్టర్ ఎం.వి.దుర్గారావు , సూర్యారావు పేట ఇన్స్పెక్టర్ చవాన్ వారి వారి సిబ్బందిని నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ప్రత్యేకంగా అభినందించారు.

